సూర్య 18వ వసంతంలోకి ...

www.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 10 మే 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 197

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ త్రయోదశి సా.4.59, చిత్త రా.2.51 వరకు, వర్జ్యం ఉ.9.11 నుంచి 10.57 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.37 నుంచి 7.18 వరకు

# దాడులను తిప్పికొట్టాల్సిందే

## పాక్ చర్యలను ధీటుగా ఎదుర్కొనాలని ప్రధాని ఆదేశాలు

- ప్రధాని మోడీ తో త్రివిధ దళాధిపతులు భేటీ
- వరుసగా మూడు రోసుఏలుగా సాగుతున్న సమావేశాలు
- పాక్ దుశ్చర్యలపై ప్రధానికి వివరించిన దళాధిపతులు
- ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ దాడులు చేస్తున్నామని వివరణ
- బోర్డర్‌లో యుద్ధ వాతావరణంపై ప్రధాని ఆందోళన


6లో

భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిత్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ప్రధాని మోదీ నివాసంలో వారంతా భేటీ అయ్యారు. అయితే గత వారం ముగ్గురు త్రివిధ దళాల అధిపతులతో వరుసగా మూడు రోజుల పాటు ప్రధాని మోదీ సమావేశమయ్యారు. కానీ శుక్రవారం మాత్రం వీరంతా కలిసి ప్రధాని మోదీతో సమావేశం కావడం గమనార్హం.

## యుద్ధంపై సోషల్ మీడియాలో అత్యుత్సాహం వద్దు

- ప్రజలను తప్పు ద్రోవ పట్టిస్తున్న వారిపై చర్యలు
- తిమ్మిని బమ్మిని చేయాలని చూస్తున్న పాక్ కథనాలు నమ్మెద్దు
- మీడియా ఛానల్స్, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లు సంయమనం పాటించాలి

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

- భారత్-పాక్ ఉద్రిక్తత..
- భారీగా పతనమైన దేశీయ స్టాక్ మార్కెట్లు
- 800 పాయింట్లకుపైగా నష్టపోయిన బీఎస్ఈ సెన్సెక్స్
- ఉదయం నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీ

## మహిళా ఆర్మీ అధికారుల స్థైర్యాన్ని దెబ్బతీయొద్దు


6లో

- వారికి శాశ్వత కమిషన్ నియామకం ఎప్పుడు
- మీకన్నా తెలివైన వారు దేశ సేవలో వారే ముందుంటారు
- ఆపరేషన్ సిందూర్ లో కర్నల్ సోఫియా ఖురేషీ లాంటి మహిళలున్నారు
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

## 24 ఎయిర్‌పోర్టులు బంద్



2లో

- ప్రకటించిన పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
- మే 15వ తేదీ వరకు విమానాశ్రయాల మూసివేత

## వీరమరణం పొందిన తెలుగు జవాన్

- దేశం యుద్ధ వాతావరణాన్ని ఎదుర్కొంటోంది
- ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశానికి భద్రత
- ఉగ్రదాడులతో దేశం దిగ్భ్రాంతికి గురైంది
- వీరమరణం పొందిన సైనికుడు మురళీ కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని హామీ : బాబు
- జవాన్ మురళి మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి


వివరాలు లోపలి పేజీల్లో

దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకున్న ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు.


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## పాక్ జెండాను దించేసిన బలూచిస్థాన్



- తమ జెండా ఎగరేసిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ
- ప్రావిన్స్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్న బలూచిస్థాన్ గ్రూపులు

వివరాలు-6లో

# మళ్లీ కాల్పులకు తెగబడ్డ పాక్

- భారత్- పాక్ సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తత
- పాక్ కాల్పులను సమర్థంగా తిప్పికొడుతున్న భారత సైన్యం
- జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ సరిహద్దుల్లో హై అలర్ట్
- మళ్లీ కాల్పులకు తెగబడిన పాకిస్తాన్.. గట్టిగా బుద్ధి చెప్తున్న భారత్

భారత్- పాక్ సరిహద్దులో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుసగా రెండో రోజు చీకటి పడగానే డ్రోన్లతో దాడికి దాయాది దేశం ప్రయత్నించింది. యూరీ, కుప్వారా, పూంచ్, నౌగామ్ సెక్టార్లలో పాక్ కాల్పులు జరుపుతుంది. దీంతో జై సల్మేర్, యూరీ ప్రాంతాల్లో సైరన్లు మోగాయి.


6లో

## బిఆర్ఏజీసీఈటీ - సెట్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి డోలా


2లో

- గురుకులాలపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకుంటాము
- ఈ ఏడాది నుండే కాస్మెటిక్ కిట్‌లను పునఃప్రారంభిస్తాం
- విద్యార్థులకు స్టేషనరీ తదితర ఏమినిటీస్‌ను ప్రతి ఏడాది అందిస్తాం

## మద్యం కుంభకోణం విచారణలో ఈడీ

- మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అభియోగాలు
- కేసులో 33 మంది నిందితులు
- డొల్ల కంపెనీల ప్రతినిధులపైనా కేసులు

వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్‌ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు.



2లో

## అంతా ఇంతే!




మనం చేయాల్సిన బ్యాటింగ్ సరిహద్దుల్లోనే...

## మురళీ నాయక్‌కు ఘన నివాళులు



పాకిస్థాన్ కాల్పుల్లో జమ్మూ కాశ్మీర్‌లో ప్రాణాలు కోల్పోయిన వీర సైనికుడు మురళీ నాయక్ చిత్రపటానికి ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో పూలమాల వేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు.

# నా జీతం... మీ కోసమే

- పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా నా వేతనం
- ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం
- మిగిలిన వేతనం వారి బాగోగులకే
- ప్రతి నెలా ఇంటి వద్దనే అందించేలా ప్రణాళికలు
- పదవి ఉన్నంతకాలం సాయం
- ప్రకటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గ ప్రజల సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారం నా బాధ్యత


2లో

ఏఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృాఏద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను.

## నిడదవోలులో మెగా జాబ్ మేళా

- 2000కుపైగా ఉద్యోగాల కల్పన
- త్వరలో మరిన్ని జాబ్ మేళాల నిర్వహణ
- ప్రతి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

రాష్ట్రంలోని నిరుద్యోగులందరికీ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ యువతకు భరోసానిచ్చారు. శుక్రవారం నిడదవోలులోని స్థానిక వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వికాస జేకేసీ సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన మెగా జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నేడు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు దాదాపు 42 కంపెనీలు హాజరయ్యాయని , ఆయా కంపెనీల్లో 2000కు పైగా ఉద్యోగాల కల్పనకు అవకాశముందన్నారు.



2లో

# వృద్ధురాలి ప్రేమకు ముగ్ధులైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



● తన విజయం కోసం మొక్కులు చెల్లించిన పోతుల పేరంటాలమ్మతో కలిసి భోజనం ● పిఠాపురంలో పవన్ గెలుపును కాంక్షిస్తూ వేగులమ్మకు మొక్కిన పేరంటాలమ్మ ● పింఛన్ సొమ్ముతో మొక్కులు చెల్లింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి : గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజయాన్ని కాంక్షిస్తూ వేగులమ్మ అమ్మవారికి మొక్కులు మొక్కి... తన పింఛను సొమ్ముతో మొక్కులు చెల్లించారు పిఠాపురం నియోజకవర్గం వై.కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన వృద్ధురాలు పోతుల పేరంటాలమ్మ. పింఛను సొమ్ము దాచుకొని అమ్మవారికి రూ.27వేల విలువైన గరగ చేసి ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఆమె( పేరంటాలమ్మ)ను శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని ముచ్చటించారు. తనపై చూపిన మమకారానికి ముగ్ధులయ్యారు. పేరంటాలమ్మతో కలిసి భోజనం చేశారు. ఆత్మీయంగా పలుకరిస్తూ స్వయంగా భోజనం వడ్డించారు. చీరను బహుకరించారు. పింఛను సొమ్ముతో మొక్కులు చెల్లించిన విషయం తెలుసుకుని ఆర్థిక సాయం అందించారు. పేరంటాలమ్మను క్యాంపు ఏర్పాటుకి ఆత్మీయంగా ఆహ్వానించిన పవన్ కళ్యాణ్, తిరుగు ప్రయాణానికి చేసిన వాహనం వరకు స్వయంగా వచ్చి మరీ మరీ సాగనంపారు.

# దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ

## ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకున్న ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు..వీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రార్థిస్తూ, వారి చిత్రపటం ముందు పుష్పగుచ్ఛాన్ని ఉంచి, ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి తో పాటు ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ, కర్నూలు జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తదితరులు కూడా వీర సైనికుడు మురళీ నాయక్ కు నివాళులు అర్పించారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు.

# మురళీ నాయక్ మృతి బాధాకరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాక్ యుద్ధ భూమిలో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందాడు. రాష్ట్రానికి చెందిన తెలుగు జవాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. దేశ రక్షణలో మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఆయన చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వ కారణమంటూ ఎక్స్ వేదికగా మురళీ నాయక్‌కు సీఎం, మంత్రి నివాళులర్పించారు.

**చంద్రబాబు ట్వీట్**

దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ శాసనసభ నియోజకవర్గం గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# నా జీతం... మీ జీవితం కోసమే

● పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా నా వేతనం ● ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం ● మిగిలిన వేతనం వారి బాగోగులకే ● ప్రతి నెలా ఇంటి వద్దనే అందించేలా ప్రణాళికలు ● పదవి ఉన్నంతకాలం సాయం ● ప్రకటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గ ప్రజల సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారం నా బాధ్యత ● పిఠాపురం నియోజకవర్గంలో కన్నవారు దూరమైన బిడ్డలతో మాటామంతీ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను... అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని తల్లిదండ్రులు లేని బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఇస్తున్నట్టు తెలిపారు. పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగించనున్నట్టు స్పష్టం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు పవన్ కళ్యాణ్ తన వేతనం నుంచి ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. జీతంలో మిగిలిన మొత్తాన్ని కూడా వారి బాగోగులు చూసేందుకే ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. శుక్రవారం అందుబాటులో ఉన్న 32 మందికి పవన్ స్వయంగా సాయాన్ని అందజేశారు. మిగిలిన పది మందికీ జిల్లా యంత్రాంగం ద్వారా ఆ మొత్తాన్ని అందిస్తామని తెలిపారు. ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను. వేతనం రూపంలో తీసుకున్న ఆ మొత్తాన్ని నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువుల ఖర్చు చేయాలనుకున్నాను. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# రామ్మోహన్ నాయుడికి భద్రత పెంపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడికి కేంద్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. ఇప్పటివరకు ఆయనకున్న వై కేటగిరీ భద్రతను తాజాగా వై ప్లస్ కేటగిరీగా చేశారు. ఈ కేటగిరీ మార్పుతో రామ్మోహన్ నాయుడికి రాష్ట్ర పోలీసుల తరపున ఇద్దరు గన్‌మెన్‌లు, ఇద్దరు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కమాండోలు భద్రతను కల్పిస్తారు. తాజా పరిస్థితుల్లో రామ్మోహన్ నాయుడికి నలుగురు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. వై ప్లస్ కేటగిరీ భద్రతకు అనుగుణంగా కేంద్రం నియమించిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, సీఆర్పీఎఫ్ కమాండో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడి భద్రతకు విధుల్లో చేరినట్లు సమాచారం.

# మురళీ ఆత్మకు శాంతి చేకూరాలి : సారధి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పట్ల మంత్రి కొలుసు పార్థసారధి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల చిన్న వయసులోనే బిడ్డను పోగొట్టుకున్న వీరజవాన్ మురళీ తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని, ఉన్న ఒకే ఒక బిడ్డను కోల్పోయిన లోటు తీర్చి లేనిదన్నారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోందన్నారు.

# బిఆర్ఏజీసీఈటీ - సెట్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి డోలా

● గురుకులాలపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకుంటాము ● ఈ ఏడాది నుండే కాస్మోటిక్ కిట్ లను పునఃప్రారంభిస్తాం ● విద్యార్థులకు స్టేషనరీ తదితర ఏమినిటీస్ ను ప్రతి ఏడాది అందిస్తాం ● విద్యార్థులకు వైద్య సదుపాయం నిమిత్తం రూ.5 కోట్లతో నిధి ఏర్పాటు చేశామన్నారు ఈ ఏడాది వంద పాఠశాలల్లో రూ. 10కోట్లతో అధునాతన కిచెన్లుగా ఆధునీకరిస్తున్నాము



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని గురుకులాలపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం పెరిగుతుందని, వారి నమ్మకాలను నిజం చేస్తూ విద్యాసంస్థల్లో అత్యుత్తమ బోధన అందేలా చర్యలు తీసుకుంటున్నామని సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కార్యాలయంలో బీఆర్ఏజీసీఈటీ-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు అధిక సంఖ్యలో విద్యార్థులు పోటీ పడటం హర్షనీయమన్నారు. రాష్ట్రంలో గురుకులాల స్కూళ్లు, సీట్లు పెంచాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈ ఏడాది ఏప్రిల్ 13న బిఆర్ఏజీసీఈటీ-2025ను నిర్వహించడం జరిగిందన్నారు. 5వ తరగతి లో 15,020 సీట్లు అందుబాటులో ఉండగా 39,281 మంది దరఖాస్తు చేసుకున్నారని, అంటే పోటీ నిష్పత్తి 1:2.18 అని పేర్కొన్నారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం కు 13,680 సీట్లు అందుబాటులో ఉండగా 40,792 మంది దరఖాస్తు చేసుకున్నారని, అంటే పోటీ నిష్పత్తి 1:2.39గా ఉందని మంత్రి డోలా వివరించారు. ప్రవేశ పరీక్షలను ఆన్ లైన్ విధానం ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించామని మంత్రి డోలా తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్షలో మొదటి మూడు స్థానాల్లో కర్నూల్ జిల్లాకు చెందిన కడవల సుమతి 49 మార్కులతో ప్రథమ స్థానంను, అనకాపల్లికి చెందిన వియ్యపు శరత్ 48 మార్కులతో ద్వితీయ స్థానంను, కర్నూల్ జల్లాకు చెందిన బోయా విద్య 48 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షలో విశాఖపట్నం జిల్లాకు చెందిన రఘుపతి గీతిక 92.5 మార్కులతో మొదటి స్థానంను, కర్నూల్ జిల్లాకు చెందిన ఈపూరు సుహృతి 91.25 మార్కులు, పిజరి హసీనా 90.5 మార్కులతో రెండవ, మూడవ స్థానాలను కైవసం చేసుకున్నారని మంత్రి డోలా వివరించారు. ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మంత్రి అభినందనలు తెలిపారు.గురుకులాల్లో ఇకపై ప్రతి నెలా కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన పెంచేలా ఒక క్లాస్ నిర్వహించాలన్న నిర్ణయం అమలు చేయనున్నామని మంత్రి డోలా తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన కాస్మోటిక్ కిట్లను ఇకపై ప్రతి నెలా అందిస్తామన్నారు. అలాగే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, ట్రంక్ బాక్స్, ప్లేట్, గ్లాస్, దుప్పట్లు, కార్పెట్, టవల్, స్టేషనరీ తదితర ఏమినిటీస్ ప్రతి ఏడాది అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు అత్యవసరమైన పరిస్థితుల్లో వైద్య సదుపాయం, విషమ పరిస్థితుల్లో ఆర్థిక సహాయం సమకూర్చడానికి రూ. 5కోట్లతో నిధి ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని వంద పాఠశాలల్లో రూ. 10 కోట్లతో అధునాతన కిచెన్ లను అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన భోజన వసతికి వెకనైజేషన్ ఆఫ్ కిచెన్ కు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థికి రెండు జతల నైట్ డ్రెస్ లు అందిస్తున్నామన్నారు. అంతేకాకుండ రాష్ట్రంలో 3 ఎక్సలెన్స్ సెంటర్ లు ఉండగా వాటిని 10కి పెంచుతున్నామన్నారు. పదవ తరగతి, ఇంటర్ లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎక్సలెన్స్ సెంటర్ ల ద్వారా వారికి మరింత మెరుగైన, ఉత్తమమైన శిక్షణ అందించనున్నామన్నారు. సమావేశంలో సెక్రటరీ వి. ప్రసన్న వెంకటేష్, అడిషనల్ సెక్రటరీ కె. సునీల్ రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎస్. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా రాష్ట్ర సచివాలయ ఉద్యోగులు సంఘీభావ ర్యాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత త్రివిధ ధళాల సారధ్యంలో చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు మద్ధత్తుగా శుక్రవారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు,పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. సచివాయం మొదటి భవనం నుండి ప్రధాన గేటు వరకూ ఈసంఘీభావ ర్యాలీ నిర్వహించారు.జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పహల్గామ్ లో గత నెలలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ పరిధిలోని పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మన దేశానికి చెందిన 26మంది అమాయక పర్యాటకులను అతికిరాతకంగా కాల్చిచంపిన నేపథ్యంలో దానికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం త్రివిద దళాల సంయుక్త ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ చేపట్టి సుమారు 100 మందికి పైగా ఉగ్రవాదులను వారి స్థావరాలను నేలమట్టం చేయడం జరిగింది. ఆతదుపరి భారత్-పాకిస్థాన్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పాక్ కవ్వింపు చర్యలను మన దేశ త్రివిద దళాలకు చెందిన సైనికులు గత నాలుగు రోజులుగా పెద్దఎత్తున సమర్ధవంతంగా తిప్పి కొట్టడం జరుగుతోంది. భారతదేశ త్రివిద దళాల పోరాటానికి సంఘీభావంగా రాష్ట్ర సచివాలయ అధికారులు, ఉద్యోగులు జయహో ఆపరేషన్ సింధూర్,జై జవాన్,జై భారత్,భారత్ మాతాకి జై వంటి నివాదాలతో ర్యాలీ నిర్వహించారు.అంతేగాక పాక్ కాల్పుల్లో అమరుడైన రాష్ట్రానికి చెందిన అగ్నివీర్ మురళీ నాయక్ అమర్ రహే అంటూ ఉద్యోగులు పెద్దఎత్తున నినదించారు.అంతేగాక ఉగ్రవాదులను పూర్తిగా తుదిముట్టించేందుకు భారత త్రివిద సైనిక దళాలు పాక్ కవ్వింపు చర్యలను తిప్పికొట్టేందుకు అహర్నిశం పాటుపడుతున్న కృషికి దేశం యావత్తు వారి వెంట నిలిచింది.

# నిడదవోలులో మెగా జాబ్ మేళాలో 2000కుపైగా ఉద్యోగాల కల్పన

● త్వరలో మరిన్ని జాబ్ మేళాల నిర్వహణ ● ప్రతి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం ● రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని నిరుద్యోగులందరికీ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ యువతకు భరోసానిచ్చారు.శుక్రవారం నిడదవోలులోని స్థానిక వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వికాస జేకేసీ సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన మెగా జాబ్ మేళా కు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నేడు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు దాదావు 42 కంపెనీలు హాజరయ్యాయని , ఆయా కంపెనీల్లో 2000కు పైగా ఉద్యోగాల కల్పనకు అవకాశముందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జాబ్ మేళాలో ఐటీ రంగానికి చెందిన కంపెనీలు అధికంగా వచ్చాయని, తదుపరి విడతలో జరిగే జాబ్ మేళాలో టూరిజం, అతిథ్య రంగాలకు సంబంధించిన కంపెనీలను ఆహ్వానిస్తామన్నారు. అప్పుడు హోటల్, హస్పిటాలిటీ మేనేజ్ మెంట్ చదివిన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ మధ్య కాలంలో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్ టూరిజం కోర్సులు ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. యువత వద్దకే ఉద్యోగాలు తెచ్చేందుకు జిల్లా పరిధిలో వికాస సంస్థ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సహకారంతో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామన్నారు. మెగా జాబ్ మేళాలు యువతకు సువర్ణావకాశంగా అభివర్ణించారు. పీఎం, సీఎం, డిప్యూటీ సీఎంలు యువతకు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించామని గుర్తుచేశారు. ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల మంది యువత కు ఉద్యోగాల కల్పన కోసం ఐదుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. జాబ్ మేళాకు హాజరైన వారిలో ఎవరికైనా ఉద్యోగం దొరకకపోతే నిరాశ చెందవద్దని, రాబోయే రోజుల్లో నైపుణ్యం పెంచే విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన అంశంపై మంత్రి నారాలోకేష్ ప్రత్యేక శ్రద్ధ వహించారని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు చెప్పినట్లుగా ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలని తెలిపారు.గత ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పిస్తామని ఆశపెట్టి ఓట్లు దండుకొన్నదని, కానీ ఐదేళ్ల కాలంలో ఈ తరహా కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పేందుకు తద్వారా ఉద్యోగాల సాధనకు యువత కోసం ఆన్ గోయింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తే బాగుంటుందని వికాస సంస్థను కోరానని, అందుకు వారు టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి మల్టీ నేషనల్ కంపెనీలతో చర్చించి శిక్షణను ఇచ్చే వారిని తీసుకువస్తామన్నారు. శిక్షణ కార్యక్రమం కోసం తాము వసతి సౌకర్యం కల్పిస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. నిరుద్యోగ యువత భవిష్యత్ నిర్మాణంలో, జీవితంలో స్థిరపడేందుకు తాము వెన్నంటే ఉంటామని హామీనిచ్చారు.ప్రతి ఒక్క యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అవకాశాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధమేనని భరోసానిచ్చారు. రాజకీయ నాయకత్వం అనేది యువతను సరైన మార్గంలో పెట్టేందుకు ప్రేరేపిస్తుందన్నారు. ఈ క్రమంలో యువత ఉద్యోగంతో పాటు ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. అందుకు ఉదాహరణ సీఎం చంద్రబాబు నాయుడు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ తదితర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పరిపాలన సాగిస్తున్న తీరును వివరించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జాబ్ మేళాలో అన్ని రకాల విద్యార్హతలకు సంబంధించిన ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. ప్రత్యేకించి ఐటీ, ఐటీఎస్, ఫార్మా, మార్కెటింగ్, టెక్నికల్,నిర్మాణ రంగానికి సంబంధించిన అంశాల్లో ఉద్యోగాల భర్తీకి అవకాశమున్నట్లు వక్తలు తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులందరికీ మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తామని పేర్కొన్నారు. 1989లో ఏర్పాటు చేసిన వికాస ద్వారా ఇప్పటివరకు దాదావు 2 లక్షలకు పైగా ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించామని వివరించారు. ఇటీవలే తమకు కూటమి ప్రభుత్వం ద్వారా బెస్ట్ ఎంప్లాయిమెంట్ అవార్డు అందించారు. కేంద్ర ప్రభుత్వం నుండి స్కోచ్, గోల్డెన్, ప్లాటినం తదితర అవార్డులు దక్కా యన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలను సైతం అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో 12,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించి తీరుతామన్నారు. కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వికాస పీడి కె.లచ్చారావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జీవీడి మురళి, మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బూరుగుపల్లి శేషారావు, ఎస్వీఆర్ కే బాలుర కళాశాల ప్రిన్సిపల్ డా. కె.జ్యోతి, ఎస్వీడీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డా. రుద్ర, కూటమి నాయకులు పి. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 33 మందికి రూ.34.77 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



అద్దంకి: అద్దంకి నియోజకవర్గంలోని 33 మంది లబ్దిదారులకు రూ. 34.77 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం చిలకలూరిపేట లోని తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే పేద ప్రజల పాలిట కూటమి ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే .. మరో పక్క హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు. అనంతరం అద్దంకి పరిధిలో జరిగే బీటీ రోడ్ల నిర్మాణ పనులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో జరిగే రోడ్ల నిర్మాణం, నాణ్యత విషయంలో అధికారుల పర్యవేక్షణ తప్పక ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరు, నాణ్యతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు రోడ్ల నాణ్యత పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దమ్ము చక్రాల వాహనాల వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. ఈ విషయంలో సంబంధిత ప్రాంత ప్రజలే బాధ్యతగా తీసుకుని వాహనాల రాకపోకలను కట్టడి చేయాలని కోరారు.

# మద్యం కుంభకోణం విచారణలో ఈడీ

● మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అభియోగాలు ● కేసులో 33 మంది నిందితులు ● డొల్ల కంపెనీల ప్రతినిధులపైనా కేసులు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు. వైకాపా ప్రభుత్వ పెద్దల తరపున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఈడీ చేర్చింది. వీరందరికీ నోటీసులిచ్చి విచారించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద మద్యం కుంభకోణం కావటంతో పాటు సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి వసూలు చేసిన దాదావు రూ.3,200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్ధిదారుకు చేర్చినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఈడీ.. తదుపరి దర్యాప్తులో మూలాలను వెలికితీసేందుకు సిద్ధమవుతోంది. ఖాతాల వివరాలు, ఆస్తుల సమాచారం పరిశీలన మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తును ముమ్మరం చేసిన ఈడీ అధికారులు దీనికి సంబంధించిన సమగ్ర వివరాలివ్వాలని కోరుతూ రెండు రోజుల కిందట సిట్ అధిపతి ఎస్వీ రాజశేఖర్‌బాబుకు లేఖ రాశారు. సీఐడీ తొలుత నమోదు చేసిన ఎఫ్ఐఆర్ సర్టిఫైడ్ ప్రతులు, ఈ కేసులో నిందితులు, అనుమానితులు, సంబంధమున్న ఇతర వ్యక్తులు, సంస్థల బ్యాంకు ఖాతాల వివరాలు, ఆస్తుల సమాచారం అందివ్వాలని లేఖలో కోరారు. ఇప్పటివరకూ అరెస్టైన నిందితులు, వారి రిమాండు రిపోర్టులు, అభియోగపత్రం దాఖలు చేసుంటే దాని ప్రతి సమర్పించాలని అడిగారు. వాటితో పాటు ఈ కేసు దర్యాప్తులో ఉపయోగపడే, అవసరమైన ఇతర పత్రాలు, సమాచారం ఉంటే అందివ్వాలని లేఖలో పేర్కొన్నారు. ఈడీ కోరిన వివరాల్ని సిట్ అధికారులు అందించినట్లు తెలిసింది. వాటి ఆధారంగా ఈడీ మనీ లాండరింగ్‌కు సంబంధించి లోతుగా వివరాలు ఆరా తీస్తోంది. బ్యాంకు ఖాతాలు, ఆస్తుల సమాచారాన్ని పరిశీలిస్తోంది.

సూర్య
విజయవాడ
శనివారం
10 మే 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# అప్రమత్తతే కీలకం!

యుద్ధం ఎవరు కోరుకుంటారు? ప్రభుత్వమైనా,ప్రజలైనా యుద్ధాన్ని కాంక్షించరు. కానీ పహల్గాంలో పర్యాటకులపై మతోన్మాదంతో చేసిన దాడిని చూసి చూడనట్టు భారత్ ఎలా వదిలేయ్యగలదు? సెక్యులర్ భావన పేరుతో యుద్ధం వల్ల జరిగే నష్టాల గురించి ఉపన్యాసాలు ఇస్తున్న ఎందఱో మేధావులు ఈ యుద్ధం బదులు ఏం చేయొచ్చో మాత్రం సూచించరు. ఈ సందర్భంలో భారత్ కేవలం ఉగ్రవాదుల మీద మాత్రమే దాడి చేసింది. ప్రపంచమంతా యుద్ధ వాతావరణంతో ఎప్పటినుండో భయంతో బతుకుతూ ఉంటె భారత్ మాత్రం ఎప్పుడూ సంయమనంతోనే వ్యవహరించింది. గతం నుండి నేటి దాకా భారత్ పాక్ తో చేసిన యుద్ధాలన్నీ కూడా ఏవి కవ్వింపు చర్యలు కాదు. ప్రతిది ఒక బాధ్యతగా వ్యవహరించాల్సిన సందర్భంలో ప్రతిస్పందించిన తీరు మాత్రమే ఈ విషయాన్ని అందరు అర్థం చేసుకోవాలి.

యుద్ధ పరిస్థితిలో ప్రజల ప్రాణాలు, ఆస్తి, జీవన విధానాలు ప్రమాదంలో పడే అవకాశాలు ఎక్కువ. ప్రత్యేకించి సరిహద్దు ప్రాంతాల్లో, ప్రధాన నగరాల్లో లేదా కీలక స్థావరాల సమీపంలో ఉన్నవారు ఎక్కువ ప్రమాదానికి లోనవుతారు. ప్రతి జిల్లా, రాష్ట్రం మరియు కేంద్రం నుండి ఎమర్జెన్సీ పరిస్థితుల్లో సూచనలు వెలువడతాయి. వాటిని పాటించకపోవడం వల్ల పౌరులు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఎమర్జెన్సీ బ్రాడ్కాస్టు అంటే టీవీ, ప్రభుత్వం అధికారిక ట్విట్టర్, వాట్సాప్ వంటి ఛానెల్ను ఫాలో అవ్వాలి. కర్ఫ్యూ, నిలుపుదల నిబంధనలు పాటించాలి. కొన్ని ప్రాంతాల్లో ప్రయాణాలు, సమావేశాలపై నిషేధాలు ఉండొచ్చు. అవి తప్పకుండా పాటించాలి. పౌరులందరికి ముందుగానే ప్లాన్ ఉండాలి. ప్రత్యేకించి ఇంటి సభ్యులు కలిసి ఒక సురక్షిత ప్రదేశానికి ఎలా వెళ్లాలో నిర్ణయం తీసుకోవాలి.ఇంటి పిల్లలు, వృద్ధులు ఎమర్జెన్సీ సమయంలో ఎలా స్పందించాలో ముందుగానే వివరించాలి.సురక్షిత ప్రాంతాలు అంటే పక్కనే ఉన్న స్కూల్, పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు సురక్షిత శరణాలుగా మారుతాయి.

యుద్ధ సమయంలో సరఫరా వ్యవస్థలు ఆగిపోవచ్చు. అందువల్ల కనీసం 7 రోజుల వరకు అవసరమైన బియ్యం, పప్పులు, నీటి బాటిళ్లు వంటి నిత్యావసరాలను నిల్వ చేసుకోవాలి.వృద్ధులు , చిన్నారుల కోసం ప్రత్యేకంగా అవసరమైన మందులు, బేబీ ఫుడ్, డైపర్లు మొదలైనవి సిద్ధంగా ఉంచాలి. బ్యాటరీస్, పవర్ బ్యాంక్లు, సౌరచార్జర్లను సిద్ధంగా ఉంచుకోవాలి.

ప్రతి కుటుంబంలో కూడా ఒక ఎమర్జెన్సీ ప్రణాళిక ఉండాలి. ఒకరికి ఒకరు అందుబాటులో ఉండేలా మొబైల్ నెంబర్లు, అడ్రెస్లు రాసి అందుబాటులో ఉంచాలి.పిల్లలకు కూడా ఎవరివద్దకు వెళ్లాలో స్పష్టంగా చెప్పాలి.ఇంటిలో అగ్నినిర్వాపక పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ సిద్ధంగా ఉంచాలి.

పౌరులు తమ భద్రత మాత్రమే కాకుండా, జాతీయ భద్రతకూ సహకరించాలి. అనుమానాస్పద వ్యక్తులు, బ్యాగులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.జాతీయ సైనిక దళాలకు గౌరవం ఇవ్వాలి, సహకారం అందించాలి.ప్రజల మధ్య భయాందోళనలు రాకుండా చైతన్యాన్ని పంచాలి. యుద్ధ పరిస్థితిలో తప్పుడు వార్తల ప్రభావం ఎక్కువ ఉంటుంది. ప్రజల్లో భయాం దోళన కలిగించడమే కాకుండా, ప్రభుత్వ విధానాలపై అవిశ్వాసాన్ని కలిగించేలా కూడా అవి పనిచేస్తాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికల్లో వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్ వంటి వాటి ద్వారా తప్పుడు సమాచారం చాలా వేగంగా వ్యాపిస్తుంది. ప్రజలు నిశితంగా ఆలోచించకుండా వాటిని షేర్ చేస్తూ మరింత కలవరం కలిగించే స్థితిని ఏర్పరుస్తారు. అటువంటి సమయంలో, ప్రతి ఒక్కరూ మెలకువగా ఉండి ఏ సమాచారం నిజమో, ఏది తప్పుడు వార్తో గుర్తించగలగాలి. తప్పుడు వార్తల లక్షణాలు చాలా స్పష్టంగా కనిపిస్తాయి. అత్యంత ఉద్విగ్నంగా ఉండే శీర్షికలు – ఉదాహరణకు "భారత్పై అణుబాంబ్ దాడి", "పాకిస్తాన్ ఆర్మీ ఢిల్లీలోకి ప్రవేశం చింది" వంటి వాక్యాలు ప్రజలను ఉలిక్కిపడేలా చేస్తాయి. ఇవి సాధారణంగా అసత్య సమాచారం ఆధారంగా రూపొందించబడినవి. అలాగే నకిలీ వెబ్సైట్ల నుంచి వచ్చిన వార్తల యూఆర్ఎల్ను జాగ్రత్తగా గమనించాలి. నమ్మదగిన వెబ్సైట్లైతే వారి యూఆర్ఎల్ చివర **gov.in,pib.gov.in** వంటి అధికారిక గుర్తిం పులు ఉంటాయి. వాటిలో వచ్చిన సమాచారం ఆధారంగా మాత్రమే నమ్మకం కలిగి ఉండాలి.యుద్ధానికి సంబంధించిన వీడియోలు చాలా సందర్భాల్లో ఎడిట్ చేయబడి లేదా పాత వీడియోలను ప్రస్తుతం జరిగిందిగా ప్రజల్లోకి వదిలి భయపెట్టే విధంగా రూపొందిస్తారు. ఈ రకమైన వీడియోలు వైరల్ అవ్వటంతో ప్రజల్లో అపోహలు పెరుగుతాయి. వాట్సాప్ మరియు ఇతర మెసేజింగ్ యాప్లలో "తప్పనిసరిగా షేర్ చేయండి" అనే సూచనలతో వచ్చే మెసేజులు చాలావరకు నకిలీ సమాచారంతో కూడినవే. ఇవి ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేకుండా ప్రజల్లో గందరగోళాన్ని రేపుతాయి.

ఇలాంటి తప్పుడు సమాచారం నుంచి బయటపడేందుకు ప్రభుత్వ ప్రమాణిత వేదికలైన పిఐబి ఫాక్ట్ చెక్ (https://factcheck.pib.gov.in) వంటి సేవలను ఉపయోగించాలి. ప్రజలుగా మనం కూడా ఒక సమాచారం నిజమా కాదా అనే విషయంలో గూగుల్లో వెతకడం, ఇతర నమ్మదగిన న్యూస్ చానల్ను పరిశీలించడం ద్వారా సరైన అర్థం చేసుకోవచ్చు. ఏ వార్త చూసినా దానిని వెంటనే షేర్ చేయకుండా ముందు పరిశీలించాలనే జాగ్రత్త అవసరం.

ఫేక్ న్యూస్ వ్యాప్తికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటోంది. ఐటి యాక్ట్ ప్రకారం తప్పుడు ప్రచారాన్ని షేర్ చేసే వ్యక్తులపై కేసులు నమోదు చేయవచ్చు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రత్యేక నిఘా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలు సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాన్ని గుర్తించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకునేలా చేస్తాయి. ఇలాంటి సమయంలో బాధ్యతాయుతమైన పౌరులుగా మనం వాస్తవాలపై నిలబడి పనిచేయాలి.ప్రజల బాధ్యత ఎంతో కీలకం. నమ్మదగిన సమాచారాన్ని మాత్రమే పంచుకోవాలి. తప్పుడు వార్తలను వ్యతిరేకిస్తూ సమాజంలో అవగాహన కలిగించాలి. సైనికుల పట్ల గౌరవాన్ని కలిగించే రీతిలో సమాచారాన్ని వినియోగించాలి. దేశ భద్రతకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించకూడదు. ముఖ్యంగా యుద్ధ సమయంలో ఫేక్ న్యూస్ వల్ల దేశంలోనే కాక, అంతర్జాతీయంగా కూడా ప్రభావం పడే అవకాశం ఉంటుంది.ఈ సమయంలో పౌరుల అప్రమత్తతే కీలకం!

# పాక్ దుస్సాహసాన్ని తిప్పి కొట్టిన భారత్!

**తేజస్వి**
**హైదరాబాద్**

■ పాకిస్తాన్ లోని తొమ్మిది స్థావరాల ధ్వంసం ■ మిలిటరీ లక్ష్యాలను, సివిలియన్ టార్గెట్స్ పై దాడి చేయని భారత్ ■ పాక్ ప్రతీకార చర్యలకు దిగితే దానికి తగ్గట్టే స్పందిస్తుందపి హెచ్చరిక ■ ముందుగానే భారత్ పౌరులందరినీ సంసిద్ధం చేసిన సర్కారు ■ క్షణక్షణానికి మారుతున్నభారత్ -పాకిస్తాన్ ల మధ్య ఘర్షణ ఉద్రిక్తం

క్షణక్షణానికి మారుతున్నభారత్ –పాకిస్తాన్ ల మధ్య ఘర్షణ ఉద్రిక్తం భారతదేశం ఆపరేషన్ సిందూర్ జరిపి పాకిస్తాన్ లోని తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసాక స్పష్టంగా ఒక మాట చెప్పింది. ఇది బాధ్యతతో చేసిందే,అలాగే ఇంకా ఉద్రిక్తతలు పెంచే ఉద్దేశ్యం మాకు లేదని కూడా స్పష్టం చేసింది. దానితో పాటు ఏ మిలిటరీ లక్ష్యాలను భారత్ దాడి చేయలేదు. ఏ సివిలియన్ టార్గెట్స్ ను భారత్ దాడి చేయలేదు. కేవలం విశ్వసనీయ సమాచారాన్ని ఆధారం చేసుకుని నిర్దిష్టమైన లక్ష్యాలను ఎంచుకుని ప్రెసిషన్ టార్గెట్స్ పైన భారత్ మిసైల్ దాడి చేసింది. అందుకే భారత దేశం దీన్ని సైనిక దాడిగా కూడా పేర్కొనలేదు.కానీ ఇదే సందర్భంలో ఒక హెచ్చరిక కూడా చేసింది. ఒకవేళ పాకిస్తాన్ ప్రతీకార చర్యలకు దిగితే మాత్రం భారత్ దానికి తగ్గట్టే స్పందిస్తుంది అని. 'మేము తీవ్రవాదుల పైన దాడి చేసాం.మీరు ఎవరిపైన దాడి చేస్తారు.భారత్ లో తీవ్రవాదులు లేరు. మిలిటరీ పైన చేసినా,పౌరుల పైన చేసినా దానికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని భారత దేశం స్పష్టంగా ప్రకటించింది.

మే 7 న ఆపరేషన్ సిందూర్ జరిగింది. మే 8 న ఆపరేషన్ సిందూర్ కొనసాగింది. ఆల్ పార్టీ మీటింగ్ లో దేశ రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్, 'ఈ ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది'అని ప్రకటించారు.ఇంకో పక్క పాకిస్తాన్ తిరిగి దాడి చేస్తుందా లేదా అన్న ప్రశ్న తలెత్తినా దానికి భారత్ పౌరులందరినీ కూడా ముందుగానే సంసిద్ధం చేసింది. ఎల్ ఓ సి దగ్గర సైనికుల మీద కాదుబీ అక్కడ ఉన్న గ్రామాల్లో ఉన్న సామాన్య పౌరుల మీద పాక్ దాడికి ముందే దిగింది. ఈ దాడుల్లో 16 మంది అమాయకులు మరణించారు. దీనికి తగిన సమాధానం భారత్ ఇచ్చింది,ఇస్తూనే ఉంది. ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ మే 7 కి బదులుగా పాకిస్తాన్ భారత్ పై మిసైల్స్ తో దాడి చేసే ప్రయత్నం చేసింది.

గురువారం రాత్రి మరోసారి దుస్సాహసానికి పాల్పడింది. కవ్వింపులకు పాల్పడుతూ క్షిపణులు, ఆత్మాహుతి డ్రోన్లు, యుద్ధ విమానాలను భారత్పై కి ప్రయోగించింది. సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూ కశ్మీర్, రాజస్థాన్, పంజాబ్లపై దాడికి ప్రయత్నించింది. జమ్మూ ఎయిర్పోర్ట్, సరిహద్దుల్లోని పలు సైనిక కేంద్రాలను టార్గెట్ చేసుకుని పాక్ చేసిన కుట్రలను భారత్ సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది.భారతదేశానికి చెందిన 15 నగరాల్లో ఉన్న మిలిటరీ లక్ష్యాలపై దాడి చేసే ప్రయత్నం చేసింది. దేశంలోని 15 నగరాలను టార్గెట్ చేస్తూ క్షిపణులను మోహరించగా, భారత్ గగనతల రక్షణ వ్యవస్థతో వాటిని తిప్పికొట్టింది.ఎయిర్ డిఫెన్స్ సిస్టం



తో భారత్ తిప్పి కొట్టిన విధానానికి పాక్ దిమ్మ తిరిగింది. దీంతో గురువారం రాత్రి పాక్ సైన్యం భారత్పై డ్రోన్లు, యుద్ధ విమానాలను ప్రయోగించడంతో భారత్ సైన్యం 8 డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేసింది. దీనికి బదులుగా పాక్ పోర్టులపై దాడిచేసింది.భారత్లోని సత్వారీ, సాంబా, ఆర్ఎస్ పురా, అర్నియా లక్ష్యంగా పాకిస్తాన్ 8 మిసైల్స్ ప్రయోగించిందని, వాటిని భారత ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని, నాశనం చేసినట్లు డీడీ న్యూస్ రిపోర్ట్ చేసింది.ఇదే సమయంలో, ధర్మశాలలో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ను నిర్వాహకులు మధ్యలో నిలిపివేశారు.పంజాబ్ కింగ్స్ ఎలెవన్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్ను రద్దు చేసినట్లు క్రిక్ఇన్ఫో వెబ్సైట్ తెలిపింది.స్టేడియంలో సాంకేతిక కారణాలతో మ్యాచ్ రద్దయినట్లు జియో హాట్స్టార్ తెలిపింది.

**భారత్ గురి :** భారత్ –పాకిస్తాన్ ల మధ్య ఘర్షణ క్షణక్షణానికి ఉద్రిక్తం అవుతుంది.ఏ క్షణం ఎలాంటి అనుహ్యతకు దారి తీస్తుందో తెలియని పరిస్థితి. పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టంకు స్వల్ప–శ్రేణి, మధ్యస్థ–శ్రేణి, దీర్ఘ–శ్రేణి ఉపరితలం నుంచి ఉపరితల క్రూయిజ్, బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోగల సామర్థ్యం ఉంది. పాకిస్తాన్ తన రక్షణ వ్యవస్థలో అనేక క్షిపణి వ్యవస్థలను చేర్చింది, వాటిలో చైనా తయారు చేసిన హెచ్క్యూ–16 ఎఫ్ఈ రక్షణ వ్యవస్థ కూడా ఉంది. ఇది ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే మిసైల్స్, క్రూయిజ్ మిసైల్స్, యుద్ధనౌకలకు ప్రభావవంతంగా అడ్డగిస్తుంది.

కాగా, గగనతలం నుంచి భూమిపైకి ప్రయోగించే మిసైల్ను అడ్డగించే విషయానికొస్తే.. ప్రస్తుతం అలాంటి రక్షణ వ్యవస్థ అందుబాటులో లేదు. ఇదే సమయంలో, భారత్ మిసైల్ను గగనతలం నుంచి ప్రయోగించిందా? లేదా భూమి నుంచి ప్రయోగించిందా అనేది తెలియదు.ప్రపంచంలోని ఏ 'డిఫెన్స్ సిస్టం' కూడా ఖచ్చితమైన రక్షణను అందించదని, ముఖ్యంగా ఇరుగుపొరుగున ఉన్న భారత్, పాకిస్తాన్ వంటి దేశాల విషయంలో కష్టం. కానీ ఈ సందర్భంలో వ్యూహాల పరంగా భారత్ శక్తితో పాక్ సమానంగా పోరాడటం కష్టమే! భారత్ కూడా పాక్ ముఖ్యనగరాల పైన గురి పెట్టబోతున్నట్టు సమాచారం.

**భద్రతా :** భారతదేశంలో పాకిస్తాన్ నుండి వచ్చిన ఉగ్రవాద దాడుల పట్ల జాగ్రత్తలు తీసుకోవడం ఒక ప్రాముఖ్యమైన అంశంగా మారింది. 15 ప్రధాన నగరాలు ఉగ్రవాదం లక్ష్యంగా మారిన నేపథ్యంలో, భారత ప్రభుత్వం మరియు ఇతర రక్షణ సంస్థలు అనేక భద్రతా చర్యలు తీసుకున్నాయి. ఈ చర్యలు పౌరుల భద్రతను పెంచడానికి, ఉగ్రవాద దాడుల ప్రమాదాన్ని తగ్గించడానికి, మరియు దేశంలోని కీలక మౌలిక వసతుల రక్షణకు అవసరమైన విధానాలను రూపొందించడానికి ఉద్దేశించబడ్డాయి. ఈ చర్యలు అనేక రకమైనవి: జాగ్రత్తగా ప్రయాణించే వాహనాలు, పరిశీలన సిబ్బంది, టెర్రరిస్ట్ రిస్క్ జోన్లు, ప్రత్యేక భద్రతా బలగాల ఏర్పాటు, మిల్లిటరీ ఇంటెలిజెన్స్ ఆధారిత వ్యవస్థలు, మరియు మరిన్ని.

రహస్య దాడులపై జాగ్రత్త చర్యలలో ప్రధానంగా నగరాల్లో టెర్రరిస్ట్ ఫ్లయింగ్ యాప్స్, స్కానర్లు, డోగ్ స్క్వాడ్లు మరియు సెల్ఫీ గేట్స్ అమలు చేయడం ప్రారంభించారు. ఇవి నగరాల ప్రాంతాలలో ఏవైనా అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులను గుర్తించడానికి ఉపయోగపడతాయి. అలాగే, భారతదేశంలో ప్రధాన నగరాల్లో మిలిటరీ ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ సహాయం అందించి, భద్రతను మరింత పెంచింది. ఇంటెలిజెన్స్ ఆధారంగా ప్రత్యేక వాహనాలను, గడవులను, సిమ్ కార్డులను పరిశీలించడం మొదలైన చర్యలు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కీలక పాత్ర పోషించాయి.ఇంత కట్టుదిట్టమైన భారత్ సంసిద్ధతను పాక్ ఎదుర్కోవడం అసాధ్యమే!

# భారత్ పట్ల వెస్టర్న్ మీడియా ద్వంద్వవైఖరి



**డా. తారకేశ్వరరావు ఇప్పిలి**
**9441130082**

■ అమాయక హిందూ పర్యాటకులు ప్రాణాలు పోతే పట్టనితీరు ■ "గన్మెన్ దాడి" అని ఉగ్రవాదాన్ని సాఫ్ట్గా చూపించే యత్నం ■ ముంబయి, పుల్వామా, ఉరీ దాడులపై కూడా ఇదే మౌన సమ్మత ధోరణి ■ మసకబారిన పదాలతో కనికట్టు కథనాలు బాధాకరం ■ అప్రతిష్టిత భద్రతా పరిస్థితులను చిన్నపరిచే ప్రయత్నం

కశ్మీర్లోని పహల్గామ్ వద్ద జరిగిన అమానుష ఉగ్రదాడిలో 26 మంది అమాయక హిందూ పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కశ్మీర్ ఆందోళనలను చూసేందుకు వెళ్లిన యాత్రికులపై ఉగ్రవాదులు చేసిన కర్కశ దాడి.. కేవలం ఒక ఉగ్రదాడి కాదు.. మానవత్వాన్ని హరించే నిర్దయ దృశ్యమవుతుంది. ఈ దారుణం యావత్ భారతీయులను ఆవేదనలో ముంచేసింది. ప్రపంచ దృష్టిని ఆకర్షించాల్సిన ఈ దారుణమైన ఘటనను పాశ్చాత్య దేశాల ప్రముఖ మీడియా సంస్థలు ఎలా కవర్ చేశాయో చూస్తే, వారి పాక్షికత స్పష్టంగా కనిపిస్తుంది. "గన్మెన్ దాడి" అని ఉగ్రవాదాన్ని సాఫ్ట్గా చూపించటం, బాధితుల మతపరమైన గుర్తింపును పక్కన పెట్టడం, ఆ వార్తల వెనుక ఉన్న అసలైన సత్యాన్ని దాచడానికి చేసిన ప్రయత్నం ఎంతటి ప్రామాణికతను తగ్గించిందో అర్థమవుతుంది. ఇదే తరహాలో గతంలో జరిగిన ముంబయి, పుల్వామా, ఉరీ దాడులపై కూడా ఇదే మౌన సమ్మత ధోరణి కనిపించింది. ఇలాంటి కవరేజ్ ప్రపంచ ప్రజాస్వామ్య విలువలనే ప్రశ్నించే స్థాయికి చేరుకుంది. పత్రికా స్వేచ్ఛ పేరిట పాక్షికతను చాటించడం నిజాన్ని దాచే ప్రమాదకరమైన ధోరణిగా మారుతోంది.

**"టెర్రరిస్ట్" కాదు, "గన్మెన్"?**

ఈ దాడిపై బీబీసీ, న్యూయార్క్ టైమ్స్, డాయ్చే వెల్లే, వాషింగ్టన్ పోస్ట్, రాయిటర్స్, అల్ జజీరా వంటి వెస్టర్న్ మీడియా సంస్థలు చేసిన కవరేజ్లో ఒక సంగతిని స్పష్టంగా గమనించవచ్చు. ఇందులో ఉగ్రవాదులను "టెర్రరిస్ట్" అని స్పష్టంగా పేర్కొనకుండా "గన్మెన్", "అనుమానిత మిలిటెంట్లు", "అటాకర్స్" వంటి సాఫ్ట్ పదాలను వాడారు. ఇది కేవలం పదాల ఎంపిక కాదు, దాని వెనుక ఉన్న భావప్రకటన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. పదాలు భావాన్ని నిర్మిస్తాయి వాస్తవాన్ని ఎలా అర్థం చేసుకోవాలో ప్రజలకు దిశా నిర్దేశం చేస్తాయి. ఒకవేళ ఇదే ఘోరమైన ఘటన ఐరోపా లేదా అమెరికాలో జరిగి ఉంటే, అదే మీడియా సంస్థలు "టెర్రరిస్ట్ అటాక్" అని అట్టహాసంగా హెడ్లైన్లతో ఊపెత్తి ప్రదర్శించేవి. అయితే, భారత్లో జరిగితే మాత్రం తక్కువ ప్రాధాన్యతనిచ్చే, మసకబారిన పదాలతో మాత్రమే వివరించడమే కాకుండా, దాడి వెనుక మతపరమైన ఉద్దేశాన్ని కూడా ఉద్దేశపూర్వకంగా పక్కన పెడతారు. దీని వల్ల సంఘటనపై ప్రజల్లో స్పష్టత తగ్గిపోవడంతో పాటు, బాధితుల పట్ల గౌరవం కూడా కొలత తప్పుతుంది. మనసును కలచివేసే అంశమేమిటంటే ఈ మౌన సమ్మతం వల్ల, తాము చెప్పుకునే విలువలను తామే పట్టించుకోకుండా ఊరుకునిపోతున్నారన్న భావన కలుగుతుంది.ఈ దాడిలో హిందూ పర్యాటకులే లక్ష్యంగా మారారు. అయితే వెస్టర్న్ మీడియా నివేదికల్లో దీనిని పూర్తిగా పట్టించుకోలేదు. ఇది భారతదేశంలో హిందువులు అనుభవించే అప్రతిష్టిత భద్రతా పరిస్థితులను గణనీయంగా చిన్నపరిచే ప్రయత్నం కాదా? అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు ఈ విషయంలో కూడా మౌనంగా ఉండటం మరింత అసౌకర్యకరం. ఇది మతపరమైన హింసపై సెలెక్టివ్ అవుట్రేజ్ని సూచిస్తోంది, అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాల విశ్వసనీయతకే మచ్చపెట్టే అంశం.

వెస్టర్న్ మీడియా చూపిస్తున్న ఈ ధోరణి భారతదేశానికి కొత్తేమికాదు. 2008 ముంబయి దాడి, పుల్వామా దాడి, ఉరీ దాడి వంటి అనేక ఉగ్రదాడులపై పశ్చిమ మీడియా ఒక తరహా సమతూకపు ధోరణితో స్పందించింది. ఎప్పుడూ పాకిస్తాన్ను నేరుగా జోక్యం చేసిందని ప్రకటించక, భారత ప్రభుత్వం చేసిన ఆరోపణల్ని "అనుమానం", "దేవుల జోడింపు" అని పేర్కొంటూ వస్తుంది. ఇదే సమయంలో, ఉక్రెయిన్ మీద రష్యా దాడి అయినపుడు మాత్రం తీవ్ర విమర్శలు చేయడంలో హడావుడిగా వ్యవహరిస్తాయి. ఇది ద్వంద్వ ప్రమాణాలకు జీవం పోసే మౌలిక ఉదాహరణగా నిలుస్తోంది, అంతర్జాతీయ రాజకీయాల్లో మిత్ర దేశాలకు అనుకూలంగా కథనాలను మలిచే ప్రవర్తనకు నిదర్శనం. పాకిస్తాన్ ఆధీనంలోని టెర్రరిస్ట్ శిబిరాల నుండి భారత భూభాగంపై దాడులు కొనసాగుతున్నాయని పలు స్థాయుల్లో నిఘా సంస్థలు నిర్ధారించాయి. కానీ ఈ ఆధారాలపై పశ్చిమ మీడియా మౌనం వహించడం, లేదా "అపూర్ణ సమాచారం"గా పక్కన పెట్టడం, సమస్యను న్యాయబద్ధీకరించే ప్రయత్నంలా కనిపిస్తుంది. అంతేగాక, ఎఫ్ఏటీఎఫ్ (ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్) పాకిస్తాన్ను గ్రే లిస్ట్లో చేర్చిన సందర్భాల్లోనూ, ఆ వ్యవస్థల ప్రతిష్టను అనుసరించకుండా కథనాల్లో పాక్షిక వైఖరిని కొనసాగించిన ఘటనలు ఉన్నాయి.

**వెస్టర్న్ మీడియాకు అమెరికా మొట్టికాయలు**

పహల్గామ్ దాడి నివేదికలో న్యూయార్క్ టైమ్స్ "గన్మెన్ హిందూ పర్యాటకులను చంపారు" అని వాడిన పదజాలంపై అమెరికా విదేశాంగ వ్యవహారాల హౌస్ కమిటీ తీవ్రమైన అభ్యంతరం వ్యక్తం చేసింది. "ఇది స్పష్టమైన ఉగ్రదాడి. దాన్ని ఉగ్రదాడిగా పిలవడంలో మీకు ఏ ఇబ్బంది?" అంటూ ప్రత్యక్షంగా ప్రశ్నించింది. ఇది వెస్టర్న్ మీడియా ప్రామాణికతపైనే ప్రశ్నలు లేవనెత్తుతుంది. విలేఖరితన బాధ్యత, నిర్భయంగా నిజాన్ని చెప్పే ధైర్యం, ఈ సందర్భంలో తక్కువగా కనిపించడాన్ని అమెరికాలో పలువురు విమర్శించారు. ఈ సందర్భంగా భారతదేశానికి చెందిన అమెరికా సెనేటర్లు, కాంగ్రెస్ సభ్యులు కూడా స్పందించారు. మీడియా సంస్థలను ఉగ్రవాద దాడుల విషయంలో ద్వంద్వ ప్రమాణాలు తొలగించి బాధితుల పట్ల గౌరవాన్ని చూపాలని కోరారు. విశేషంగా, న్యూయార్క్లోని హిందూ కమ్యూనిటీలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడంతో మీడియా వ్యవస్థ మీద సామాజిక మాధ్యమాల్లో తీవ్ర స్థాయిలో దెబ్బతిన్న విశ్వాసం స్పష్టంగా కనిపించింది.

**వెస్టర్న్ మీడియా ద్వంద్వ ప్రమాణాలు**

పాశ్చాత్య విలేఖరులు మతపరమైన సంక్షోభాలపై విశ్లేషణ ఇచ్చేటప్పుడు ముస్లిం బాధితుల విషయంలో "ఇస్లామోఫోబియా", "రేసిజం" వంటి పదాలతో బాధను అభివృద్ధి చేస్తారు. కానీ హిందువులు లక్ష్యంగా మారినపుడు, అది అనుచితమైన హింసాత్మక ఘటనగా మాత్రమే మిగిలిపోతుంది. ఉదాహరణకు, 2021లో ఫ్రాన్స్లో జరిగిన నైఫ్ దాడిపై ఏకగ్రీవంగా "టెర్రరిస్ట్" పదం వినిపించింది.

అదే పదం భారతదేశానికి వర్తించక పోవడం ఏమిటి? ఇది "విక్టిమ్ హైరార్కీ" అనే భావనను బలపరచుతుం ది, అంటే బాధితులు ఎవరో అనేది వారి గుర్తింపుతో నిర్ణయించబడు తుంది.ఈ ధోరణి వల్ల ప్రపంచ ప్రజాస్వామ్యాల మధ్య సమానత్వ భావనకు గండిపడుతుంది. ఒకే రకమైన దాడికి ఒక ప్రాంతంలో "ఉగ్రవాదం" అనే పదం ఉపయోగించి, మరో ప్రాంతంలో "సాధారణ హింసా ఘటన"గా ప్రస్తావించడం అనేది మీడియా నైతికతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఇది వార్తాపరంగా కాక, రాజకీయ వేదికగా కథనాలను మలచే ప్రయత్నంగా చూస్తే తప్పుకాదు. భారతదేశంలో హిందువులు లక్ష్యంగా మారినప్పుడు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, పత్రికలు చూపే నిర్లక్ష్యం, అగ్రరాజ్యాల మౌనయన్నీ కలసి బాధితుల గళాన్ని మూసివేసే ప్రయత్నంలా మారుతున్నాయి.

ఇటీవల "ఇండియా: ది ఫ్లావడ్ డెమోక్రసీ" అనే తీర్మానం పాశ్చాత్య మీడియా వేదికలపై ఎక్కువగా ప్రస్తావించబడుతున్న అంశం. ఇందులో భారతదేశంలోని ముస్లింల పరిస్థితులపై గుండెలు బాదుకుంటారు. కానీ మజ్హూర్, పహల్గామ్, అనంతనాగ్ వంటి ప్రాంతాల్లో జరిగిన మతతత్వ దాడులపై స్పందన అతి నీరసంగా ఉంటుంది. ఇది వాస్తవాలను రాజకీయ లక్ష్యాలతో అనుసంధానించడం కాకపోతే ఇంకేమిటి? ఇవి భారతీయ వాస్తవాల్ని పశ్చిమ "ప్రోగ్రెసివ్" ప్రమాణాలకు తగినట్టు మార్చే ప్రయత్నాలుగా కనిపిస్తున్నాయి. ఈ తీర్మానాలు భారతదేశాన్ని ఒక అసహన దేశంగా చూపించే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. కానీ అసలు సమస్య అక్కడే ఉంది. విమర్శలు చేస్తున్నవారు భారత్ను దూరం నుంచే గమనిస్తున్నారు, ఇక్కడి భిన్నమైన ప్రజలు, వారి అనుభవాలు, పరస్పర సంబంధాల గురించి లోతుగా అర్థం చేసుకోలేకపోతున్నారు. భారత్లో మతాలు, సంస్కృతులు కలిసి జీవిస్తున్న సమాజం. ఇందులో సమస్యలు ఉన్నా, వాటిని ఒకేచోట నిలబెట్టి ఒక్కవైపు కోణంలో చూడడం అన్యాయం. ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడటం అవసరం, కానీ అదే సమయంలో హిందువులు లేదా ఇతర సమాజాలు ఎదుర్కొంటున్న హింస,వివక్షలపై మౌనం అనేది మానవ హక్కుల న్యాయబద్ధతను పాక్షికంగా మార్చే ప్రమాదం ఉంది. ఇది వాస్తవాన్ని ఎంచుకొని చూడడమే కాక, బాధను గుర్తించడంలో ఓర పక్షపు దృష్టిని చూపుతోంది.

**స్పందించిన హెచ్ఏఎఫ్**

హిందూ అమెరికన్ ఫౌండేషన్ వంటి సంస్థలు వెస్టర్న్ మీడియా నివేదికలపై సోషల్ మీడియాలో వెంటనే స్పందించాయి. "వర్డ్స్ మేటర్" అనే క్యాంపెయిన్ నిర్వహించి "గన్మెన్ కాదు, టెర్రరిస్ట్" అనే నినాదంతో ఉద్య మం నడుపుతున్నాయి. ఇది అమెరికాలోని భారతీయ మూలాల ప్రజల ఆవేదనకు నిదర్శనం. ఈ ఉద్యమానికి అనేక గ్లోబల్ మూడ్ మేక ర్లు, యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సార్లు మద్దతు తెలుపుతున్న దృష్ట్యా, భవిష్యత్తులో వెస్టర్న్ మీడియా హేతుబద్ధంగా స్పందించే అవకాశం ఉంది. అర్థవంతమైన ప్రతిస్పందన కోసం డయాస్పోరా నుంచి వచ్చిన ఒత్తిడి ఇప్పుడు అంతర్జాతీయ మీడియా వ్యవస్థను తిరిగి ప్రశ్నించేందుకు బలాన్నిస్తోంది. వాస్తవాలను వక్రీకరించడం వలె, అతి త్వరలోనే ప్రజల శక్తి, సమాచార స్వేచ్ఛ సమకాలీన జర్నలిజాన్ని తిరిగి నిర్వచించవచ్చు. ఇలాంటి మౌన సమ్మతుల పాక్షికత మధ్య, భారత ప్రజాస్వామ్యం విలువలతో ఎలా నిలబడుతుంది అనే ప్రశ్న తలెత్తుతుంది. భారతదేశం ప్రజాస్వామ్య దేశం, విశ్వాస స్వేచ్ఛను గౌరవించే దేశం. ఇలాంటి దేశాన్ని ఉగ్రదాడులు ఎలా ప్రభావితం చేస్తున్నాయో విపులంగా నివేదించాల్సిన బాధ్యత ప్రపంచ మీడియా మీద ఉంది. భారతీయ సంస్కృతి, భావప్రకటన స్వేచ్ఛ, మత సహిష్ణుతకు కళ్లెం వేసేలా సమాచారం రూపకల్పన చేయడాన్ని నిర్దాక్షిణ్యంగా విమర్శించాల్సిన అవసరం ఉంది. జర్నలిజం అంటే నిజానికి నిలబడి మాట్లాడే ధైర్యం, బాధితులకి న్యాయం చేయాల్సిన సామాజిక బాధ్యత. అంతేగాని, దానిని మౌనంగా వక్రీకరించడమంటే విలువల పట్ల అవమానం తప్ప మరేమీ కాదు.

పహల్గామ్ దాడి విషయంలో వెస్టర్న్ మీడియా చూపిన ద్వంద్వ ధోరణి వారిని సమకాలీన జర్నలిజం పట్ల శంకాస్పదంగా నిలబెడుతుంది. వాస్తవాలను స్పష్టంగా, నిష్పాక్షికంగా ప్రజల ముందుంచాల్సిన బాధ్యత కలిగిన పత్రికా వ్యవస్థ తాము విశ్వసించే విలువలతో ఎందుకు భిన్నంగా ప్రవర్తిస్తోంది? ఇది కేవలం భారతదేశాన్ని కాక, ప్రపంచ ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రభావితం చేసే ప్రశ్న. పత్రికా స్వేచ్ఛ పేరు చెప్పుకుంటూ పాక్షికత ప్రదర్శించడం మౌలిక నైతిక ప్రమాణాల్ని తక్కువ చేసే ప్రమాదకర ధోరణిగా నిలుస్తుంది. ప్రపంచమంతా వాస్తవాలు, న్యాయం, మానవత్వం పట్ల మరింత బాధ్యతాయుతమైన జర్నలిజం ఆశిస్తోంది. మౌనం కూడా ఒక రకంగా అన్యాయానికి భాగస్వామిగా మారుతుందనేదాన్ని మరువకూడదు.

## ప్రభుత్వ పండుగగా సాయిబాబా శతజయంతి అప్రజాస్వామికం

సత్యసాయి శతజయంతిని ప్రభుత్వ దినోత్సవంగా జరపాలని నిర్ణ యించుకోవడం సిగ్గుచేటు.నిత్యానంద,డేరా బాబా ,ఆశారాం బాపు, కల్కి , దొంగల దినోత్సవాలు కూడాజరుపుతారా ! భయంగాఉంది.కారణముతెలియదు ... .ఒక అంతర్జాతీయ వివాదస్పద బాబాగా పేరుపొందిన పుట్టపర్తి సాయిబాబా నూరవ పుట్టినరోజును జూన్ 22ను ప్రభుత్వదినోత్సవంగా జరపాలనుకొవటం ప్రభుత్వము యొక్క దివాళాకోరుతనాన్ని తెలియచేస్తుంది.చిన్నచిన్న మాజిక్ లు నేర్చుకుని వాటిని తనమహత్యాలుగా చెప్పుకుని , అంతర్జాతీయ అమాయక జనాన్ని మోసగిస్తూ వేలకోట్లకు పడగలెత్తి , చివరికి యెజబ్బుతో చనిపోయాడో కూడా చెప్పలేని జబ్బుతో చనిపోయిన సాయిబాబా పుట్టినరోజును ప్రభుత్వపండుగగా జరపాలనుకొవటం చంద్రబాబు నాయుడి హెూదాను , గౌరవాన్ని పాతాళానికి నెట్టివేయబడింది.అయన బెడ్ రూంలో 1992 లో ఆరుగురు హత్య జరిగినపుడు , ఆ హత్య లు ఒక మహిళ కారణంగా జరిగాయని అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ చెప్పినవిషయాన్ని గుర్తుచేసు కోవాలి.పివి . నరసింహరావు ప్రధానిగాఉన్నకాలంలో అనంతపురం నీటి పథకాలకొరకు జర్మనీనుండి వందలకోట్లరూపాయలు వచ్చాయి . ఎవరికిదొరికింది వారు దోచుకోగా మిగిలింది సాయిబాబా ట్రస్ట్ వారు అనంతపురంజిల్లలొ నీటిపథకాలకు ఖర్చుచేశారు. ఇందులొ సాయిబాబా ఒక్క రూపాయికూడా సొంతడబ్బు ఖర్చుపెట్టలేదు . మొత్తం విదేశీయులనుండి వచ్చినడబ్బే !!అప్పటికే ఈయన పెద్ద మోసగాడని ప్రజలుభావిస్తుండగా ...ఎదోకరకంగా మంచివాడనిపిం చుకో వాలని ఆస్పత్రి కట్టించాడు. అన్నీ మ్యాన్ పవర్ తోనేనిర్మిం చాడు తప్ప , హోంఫట్ అని నీళ్ల పథకంగాని , ఆస్పత్రి గాని నిర్మించలేదు.అప్పట్లో ఈయనగారి యాస్పత్రిలో కిడ్నీ మార్పిడికేసు పెద్దవివాదమైంది. అయినా ఈయనవద్ద ఎన్నో మాహత్యలు ఉన్నాయని ప్రచారంజరిగింది.మహత్యలుంటే మ్యాన్ పవర్ తోపనేముంది.? హోమ్ పట్ అని సృష్టించాలిగదా .! అంతామోసం !! అంతేకాదు 1975 లో డాక్టరు కోవూరుసాయిబాబాను ఆయన మహత్యలను తనముందుప్రదర్శించమని , తనబృందముతో పుట్టపర్తి వెళ్లగా , బాబా దొడ్డి దోవన బెంగళూరు లోని తన వైట్ ఫీల్డ్ కు పారిపోయాడు.ఈబాబా గారి అనైతిక చేష్టలు ప్రపంచం అంతాతెలుసు.అసలు ఈయన యెజబ్బుతో చనిపోయాడో చెప్పమనండి !! అంతా చీకటి జీవితం.ఇలాంటి బాబా పుట్టినరోజుని ప్రభుత్వ దినంగా జరపాలనుకోవటం చంద్రబాబుగారి హెూదాకు తగనిపని . తక్షణమె ఆ ఆలోచన విరమించుకోవాలి.

**నార్నెవెంకటసుబ్బయ్య .**
**9290617819**

# బాబ్బాబు అప్పులివ్వండి..
## వరల్డ్ బ్యాంక్‌కు పాకిస్థాన్ రిక్వెస్ట్.

ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలు, వాటికి మద్దతు ఇచ్చే వ్యవస్థలపై భారత్ ఆపరేషన్ సిందూర్‌తో మెరుపుదాడి చేసింది. ఈ దాడికి ప్రతీకారంగా భారత్‌పై గురువారం డ్రోన్లు, మిస్సైల్స్‌తో పాక్ దాడికి ప్రయత్నించింది. దీన్ని భారత్ సమర్థవంతంగా అడ్డుకుని.. వాటిని కూల్చేసింది. ఇప్పటికే పీకల్లోతు అప్పుల్లో మునిగిపోయిన పాక్.. తాజాగా ఘర్షణలతో మరింత దారుణంగా దెబ్బతింది. దీంతో అంతర్జాతీయ భాగస్వాముల్ని మరిన్ని రుణాలు ఇవ్వాలని పాక్ కోరింది. అలాగే, ఉద్రిక్తతలు, స్టాక్ మార్కెట్ పతనానికి కారణమైన పరిస్థితులను శాంతింపజేయడానికి సహాయపడాలని కూడా దాయాది విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పాక్ ఆర్థిక వ్యవహారాల విభాగం తన అధికారిక ట్విట్టర్లో పోస్ట్ చేసింది.

“భారత్ దాడితో భారీగా నష్టపోయాం... అంతర్జాతీయ భాగస్వాములకు మరిన్ని రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం... పెరుగుతున్న ఉద్రిక్తతలు, స్టాక్స్ పతనం మధ్య, అంతర్జాతీయ భాగస్వాములు ఆర్థిక సంక్షోభాన్ని తగ్గించడంలో సహాయపడాలని మేము కోరుతున్నాం. దేశం స్థిరంగా ఉండాలని భావిస్తున్నాం” అంటూ వరల్డ్ బ్యాంకును ట్యాగ్ చేశారు.

అయితే, ఈ ట్విట్టర్ అకౌంట్‌ను హ్యాక్ చేసినట్టు తర్వాత పాక్ ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక వ్యవహారాల విభాగానికి చెందిన అకౌంట్ హ్యాక్ అయ్యిందని పాక్ సమాచార ప్రసార శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.




---

మహిళా ఆర్మీ అధికారుల

# స్థైర్యాన్ని దెబ్బతీయొద్దు

- వారికి శాశ్వత కమిషన్ నియామకం ఎప్పుడు
- మీకన్నా తెలివైన వారు దేశ సేవలో వారే ముందుంటారు
- ఆపరేషన్ సిందూర్ లో కర్నల్ సోఫియా ఖురేషీ లాంటి మహిళలున్నారు
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీః షార్ట్ సర్వీస్ కమిషన్ కింద ఎంపికైన మహిళా ఆర్మీ అధికారులకు శాశ్వత కమిషన్ నిరాకరించడంపై దాఖలైన పిటిషన్లపై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ పరిస్థితుల్లో వారి స్థైర్యాన్ని దెబ్బతీయొద్దంటూ భారత్–పాక్ ఉద్రిక్త పరిస్థితులను పరోక్షంగా ప్రస్తావించింది. వారిని ప్రస్తుతానికి సర్వీసు నుంచి విడుదల చేయొద్దని కేంద్రాన్ని ఆదేశించింది. “వారు తెలివైన అధికారులు. మీరు వారి సేవలను వేరే చోట ఉపయోగించుకోవచ్చు. ఇది కోర్టు చుట్టూ తిరగాల్సిన సమయం కాదు. దేశానికి సేవచేయడానికి వారికంటూ మంచి స్థానం ఉంది” అని ధర్మాసనం పేర్కొంది.

ఈ విచారణలో భాగంగా కేంద్రం తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. వారిని షార్ట్ సర్వీస్ నుంచి విడుదల చేయడానికి సంబంధించి ఎటువంటి స్టే ఇవ్వొద్దని కోర్టును కోరారు. భారత సైన్యానికి యువ అధికారులు అవసరమని, ప్రతి సంవత్సరం 250 మంది సిబ్బందికి మాత్రమే శాశ్వత కమిషన్ మంజూరు చేస్తున్నారని తెలిపారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది వాదిస్తూ.. ఆపరేషన్ సిందూర్ గురించి మీడియాకు వివరించిన ఇద్దరు మహిళా అధికారుల్లో ఒకరైన కర్నల్ సోఫియా ఖురేషీ గురించి ప్రస్తావించారు. ఇదే విషయమై సోఫియా గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారని, ఇప్పుడు ఆమె దేశాన్ని గర్వపడేలా చేస్తున్నారని కోర్టుకు వెల్లడించారు. ఇరు పక్షాల వాదనల విన్న కోర్టు.. తదుపరి విచారణ వరకు పిటిషన్లు వేసిన అధికారులను విడుదల చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది.ఆర్మీలో తమకూ శాశ్వత కమిషన్ (పీసీ) అవకాశం కల్పించాలన్న మహిళా సైనికాధికారులు కొన్నేళ్లపాటు న్యాయపోరాటం చేశారు. ఆ సందర్భంగా కర్నల్ సోఫియా విజయపరంపర సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. ఆమె సేవలను సోదాహరణగా చూపుతూ మహిళలూ ఆర్మీలో శాశ్వత కమిషన్‌కు అర్హులేనంటూ 2020 ఫిబ్రవరి 17న వెలువరించిన తీర్పులో విస్పష్టం చేసింది. అప్పటి వరకూ ఆర్మీలో మహిళా అధికారుల సేవలను షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్ఎస్‌సీ)కే పరిమితం చేస్తున్న పరిస్థితి. మహిళల శారీరక స్వభావాన్ని, సామాజిక జీవన వాతావరణాన్ని సాకుగా చూపుతూ వారికి శాశ్వత కమిషన్‌ను నిరాకరిస్తున్నారు. ఈ వాదనలను సమర్థించలేమంటూ సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

2016లో పుణెలో ‘ఎక్సర్‌సైజ్ ఫోర్స్ 18’ పేరిట నిర్వహించిన మల్టీనేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్‌లో భారత సైనిక దళానికి అప్పటి లెఫ్టినెంట్ కర్నల్ (ఆర్మీ సిగ్నల్ కోర్) సోఫియా ఖురేషీ నాయకత్వం వహించారు. ఆ బాధ్యతను చేపట్టిన తొలి భారతీయ మహిళగా నిలిచారు. ఐక్యరాజ్యసమితి పీస్‌మిషన్‌లో భాగంగా 2006లో కాంగోలో విధులు నిర్వహించారు. సోఫియా సాధించిన ఇతర విజయాలనూ ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు మహిళలకూ శాశ్వత కమిషన్ అర్హతను కల్పించింది.

# మళ్లీ పాక్ కాల్పులు

**భారత్- పాక్ సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తత..**
**పాక్ కాల్పులను సమర్థంగా తిప్పికొడుతున్న భారత సైన్యం..**
**జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ సరిహద్దుల్లో హైఅలర్ట్..**



న్యూఢిల్లీ భారత్– పాక్ సరిహద్దులో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుసగా రెండో రోజు చీకటి పడగానే డ్రోన్లతో దాడికి దాయాది దేశం ప్రయత్నించింది. యూరీ, కుప్వారా, పూంచ్, నౌగామ్ సెక్టార్లలో పాక్ కాల్పులు జరుపుతుంది. దీంతో జై సల్మేర్, యూరీ ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. రంగంలోకి దిగిన భారత భద్రతా దళాలు పాక్ కాల్పులను సమర్థంగా తిప్పికొడుతుంది. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో గురువారం చోటు చేసుకున్న పాక్ షెల్లింగ్ ఘటనలో ఓ మహిళ మృతి చెందగా మరో మహిళ తీవ్రంగా గాయపడింది. అధికారిక సమాచారం ప్రకారం, రేజర్వానీ నుంచి బారాముల్లాకు వెళ్తున్న వాహనం మొహురా సమీపంలో షెల్లింగ్ దాడికి గురయ్యింది.ఈ దాడిలో బశీర్ ఖాన్ భార్య నార్గిస్ బేగం ప్రాణాలు కోల్పోగా, రాజిక్ అహ్మద్ ఖాన్ భార్య హఫీజా గాయాలపాలయ్యారు. హఫీజాను వెంటనే జీఎంసీ బారాముల్లాకు తరలించారు.కొద్ది రోజులుగా పాక్ కశ్మీర్ సరిహద్దుల్లో ఉరి, కుప్వారా ప్రాంతాల్లో నిరంతరంగా షెల్లింగ్‌కు పాల్పడుతోంది.ఇదే క్రమంలో రాత్రి పాకిస్థాన్, జమ్ముకశ్మీర్‌తో పాటు పంజాబ్, రాజస్థాన్ సరిహద్దుల్లోని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగింది.

**సరిహద్దు గ్రామాల్లో తీవ్ర ఆందోళన**

పఠాన్‌కోట్ (పంజాబ్), జైసల్మేర్(రాజస్థాన్) ప్రాంతాల్లో తీవ్ర కాల్పులకు పాల్పడినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, భారత వైమానిక రక్షణ వ్యవస్థలు తక్షణమే స్పందించాయి. పాక్ ప్రయోగించిన అన్ని డ్రోన్లు, క్షిపణులను విజయవంతంగా ఛేదించాయి. జైసల్మేర్‌లో పాకిస్తాన్ డ్రోన్లను అడ్డుకునేందుకు భారత సాయుధ దళాలు చురుగ్గా వ్యవహరించాయి. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు ప్రతీకారంగా భారతదేశం చేపట్టిన ఆపరేషన్ తర్వాత మరింత ముదురాయి.తాజాగా భారత్‌లోని 15 నగరాలను లక్ష్యంగా చేసుకునే పాకిస్తాన్ కుట్రను కూడా భారత రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా భగ్నం చేశాయి.ఇలాంటి పరిస్థితుల్లో, సరిహద్దు గ్రామాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. భద్రతా దళాలు పటిష్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నా పాక్ తరచుగా కాల్పులకు పాల్పడుతూ పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చుతోంది.అయితే, పాకిస్తాన్ కాల్పులకు దిగడంతో జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ సరిహద్దుల్లో హై అలర్ట్ కొనసాగుతుంది. ఇక, సాంబ సెక్టార్, జమ్మూ, పఠాన్ కోట్, పోఖ్రాన్ లో మరోసారి డ్రోన్లతో పాకిస్తాన్ దాడి చేసింది. పాక్ డ్రోన్లను భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ కూల్చివేసింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పాక్ సరిహద్దు రాష్ట్రాల్లోని 24 ఎయిర్ పోర్టులను కూడా కేంద్రం మూసివేసింది. ఈ నెల 15వ తేదీ వరకు మూసివేసి ఉంటాయని స్పష్టం చేసింది.

**భారత సైన్యానికి 7.5 లక్షల ట్రక్కులను అందిస్తాం: ఏఐఎంటీసీ**

పహల్గాం దాడికి వ్యతిరేకంగా భారత్ ‘ఆపరేషన్ సిందూర్’తో దీటుగా బదులిస్తోంది. ఇప్పటికే పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసి వంద మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చింది. ఈ క్రమంలో మధ్యప్రదేశ్‌కు చెందిన సుమారు 7.5 లక్షల ట్రక్కుల (వాహనాలు)ను సైన్యానికి అందిస్తామని ఆ రాష్ట్ర ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ ఏఐఎంటీసీ తెలిపింది. ఈ మేరకు ఇండోర్‌లో ఏఐటీఎంసీ రాష్ట్ర చీఫ్ సీఎల్ ముకాతి మీడియాతో మాట్లాడారు. ‘భారత సైన్యానికి మధ్యప్రదేశ్‌లో రిజిస్టర్ అయిన దాదాపు 7.5 లక్షల ట్రక్కులను అందిస్తామని ప్రధాని కార్యాలయానికి లేఖ రాశాను. ‘ఆపరేషన్ సిందూర్’తో దేశం మొత్తం గర్వపడాలి. ఇటువంటి ఉద్రిక్త పరిస్థితుల వేళ రిజిస్టర్ చేసిన ట్రక్కులను(వాహనాలు) ఉచితంగా సైన్యానికి అందించేందుకు సిద్ధం చేసి ఉంచాం. సరిహద్దు ప్రాంతాల్లో మన సైన్యం ప్రదర్శించే ధైర్య సాహసాల వల్లే ప్రజలు సురక్షితంగా ఉంటున్నారు’ అని ఆయన పేర్కొన్నారు. 1999 కార్గిల్ యుద్ధ సమయంలోనూ సుమారుగా వెయ్యి ట్రక్కులను మోవ్‌లోని ఆర్మీ కంటోన్మెంట్‌కు అప్పగించామని ఈ సందర్భంగా ముకాతి తెలిపారు.

# దాడులు తిప్పికొట్టాల్సిందే

- ప్రధాని మోడీ తో త్రివిధ దళాధిపతులు భేటీ
- వరుసగా మూడు రోసుపలుగా సాగుతున్న సమావేశాలు
- పాక్ దుశ్చర్యలపై ప్రధానికి వివరించిన దళాధిపతులు
- ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నామని వివరణ
- బోర్డర్ లో యుద్ధ వాతావరణం పై ప్రధాని ఆందోళన
- పాక్ చర్యలను ధీటుగా ఎదుర్కొనాలని ప్రధాని ఆదేశాలు



న్యూఢిల్లీ, : భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిత్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ప్రధాని మోదీ నివాసంలో వారంతా భేటీ అయ్యారు. అయితే గత వారం ముగ్గురు త్రివిధ దళాల అధిపతులతో వరుసగా మూడు రోజుల పాటు ప్రధాని మోదీ సమావేశమయ్యారు. కానీ శుక్రవారం మాత్రం వీరంతా కలిసి ప్రధాని మోదీతో సమావేశం కావడం గమనార్హం. ఈ భేటీకి జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్ సైతం హాజరయ్యారు. ఈ సమావేశానికి ముందుగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హెూంశాఖకు చెందిన సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు.ఈ భేటీలో సరిహద్దు ప్రాంతాలు, విమానాశ్రయాలు వంటి కీలక ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ చర్యలు దేశ భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా చేపట్టాయి. ఈ పరిణామాలు దేశవ్యాప్తంగా భద్రతపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని స్పష్టంగా చూపుతున్నాయి. భారత సైనిక స్థావరాలు, ప్రార్థనా స్థలాలు, ఎయిర్ పోర్టులే లక్ష్యంగా మిసైళ్లు, డ్రోన్లతో ఎటాక్ చేసింది. వెంటనే అప్రమత్తమైన భారత సైన్యం.. పాక్ దాడులకు ఎక్కడికక్కడే తిప్పికొట్టింది. అదే సమయంలో పాక్ దాడులకు ధీటుగా కౌంటర్ ఎటాక్ చేసింది. పాక్ లోని పలు ప్రాంతాలపై డ్రోన్లతో దాడి చేసింది. ఇరు దేశాల మధ్య పరస్పర దాడులతో గురువారం (మే 8) రాత్రి బోర్డర్లో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో గురువారం రాత్రి జరిగిన పరిణామాలను త్రివిధ దళాల ఉన్నతాధికారులు ప్రధాని మోడీ క్షుణ్ణంగా వివరించారు. బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత్ దాడులు నిర్వహించింది. ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని మోదీ పేరు పెట్టారు. ఈ నేపథ్యంలో భారత్‌పై పాక్ ఎదురు దాడికి దిగింది. ఆ క్రమంలో భారత్, పాక్ సరిహద్దుల్లోని పంజాబ్, జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాలపై డ్రోనులు, క్షిపణులతో దాడికి దిగింది. వీటిని భారత్ తిప్పి కొట్టిన సంగతి తెలిసిందే.

# యుద్ధంపై సోషల్ మీడియాలో అత్యుత్సాహం వద్దు

- ప్రజలను తప్పు ద్రోవ పట్టిస్తున్న వారిపై చర్యలు
- తిమ్మిని బమ్మిని చేయాలని చూస్తున్న పాక్ కథనాలు నమ్మొద్దు
- మీడియా ఛానల్స్, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లు సంయమనం పాటించాలి
- రక్షణ శాఖ కదలికలకు సంబంధించిన వీడియోలను ఎవరూ రికార్డ్ చేయొద్దని సూచన
- సంబంధిత వీడియాలను సామాజిక మాధ్యమాలలో ఉంచద్దని వినతి




న్యూఢిల్లీః ఆపరేషన్ సిందూర్ తో భారత్–పాక్ మధ్య యుద్ధం అనధికారికంగా మొదలైందనే చెప్పాలి. దాడులు, ప్రతిదాడులతో సరిహద్దుల్లో బాంబుల మోత మోగిపోతోంది. పాక్ లోని 9 ఉగ్రవాద శిబిరాలను భారత్ టార్గెట్ చేయగా, భారత్ లోని పలు సైనిక స్థావరాలను, ఆధ్యాత్మిక మందిరాలపై దాడులు చేసేందుకు పాక్ విఫల ప్రయత్నాలు చేసింది. ఆపరేషన్ సిందూర్ తో పాక్ పై భారత్ పైచేయి సాధించింది. పాక్ కుటిల యత్నాలను తిప్పికొట్టింది. అయితే ఈ దశలో మీడియా, సోషల్ మీడియాలో పలు కథనాలు ఆసక్తిగా మారాయి. యుద్ధం గురించిన ఏ వార్త అయినా ఇప్పుడు రెండు దేశాల ప్రజలకు ఆసక్తిని కలిగించడం ఖాయం. అందుకే మీడియా, సోషల్ మీ డియా పూర్తిగా యుద్ధ వార్తలతో నిండిపోయాయి.

**ఆ వార్తల్లో నిజమెంత..?** భారత్–పాక్ మధ్య జరుగుతున్న దాడుల్లో భారత్ దే పైచేయి అనే విషయం తెలిసిందే. అయితే పాకిస్తాన్, ఆ దేశ మీడియా మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడం ఇక్కడ విశేషం. తప్పుడు వార్తలతో ఆ దేశ మీడియా తిమ్మిని బమ్మిని చేయాలని చూస్తోంది. ఇటు భారత మీడియా మాత్రం సంయమనం పాటిస్తోందనే చెప్పాలి. అదే సమయంలో సోషల్ మీడియా కాస్త కంట్రోల్ తప్పుతోందన్న అనుమానాలున్నాయి. ఆస్తినష్టం, ప్రాణ నష్టం విషయాల్లో అత్యుత్సాహం ప్రదర్శించి లేనిపోని తప్పుడు లెక్కలు చెప్పడం ఎవరికీ మంచిది కాదు. ఆ అత్యుత్సాహం సోషల్ మీడియాలో కొంతమేర కనపడుతోంది.

**రక్షణ శాఖ విజ్ఞప్తి..**యుద్ధం నేపథ్యంలో భారత రక్షణ శాఖ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేసింది. మీడియా ఛానల్స్, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లు సంయమనం పాటించాలని సూచించింది. భద్రతా దళాలకు చెందిన రక్షణ కార్యకలాపాలు, కదలికలను ప్రత్యక్ష ప్రసారం చేయొద్దని చెప్పింది. సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేయడం వల్ల భద్రతా దళాల ఆపరేషన్స్‌కు అవాంతరం ఏర్పడుతుందని, మన జవాన్ల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. మన రక్షణ రహస్యాలను అత్యుత్సాహంతో మనం శత్రుమూకలకు ఇవ్వొద్దని రక్షణ శాఖ స్పష్టం చేసింది. రక్షణ శాఖ కదలికలకు సంబంధించిన వీడియోలను ఎవరూ రికార్డ్ చేయొద్దని, ఒకవేళ రికార్డ్ చేసినా వాటిని సోషల్ మీడియాలో ఉంచొద్దని సూచించింది.

**తెలంగాణ పోలీస్ హెచ్చరిక..** కేంద్రం ఆదేశాలతో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీస్ విభాగాలు కూడా పౌరులకు పలు సూచనలు చేశాయి. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ పోలీస్ శాఖ హెచ్చరించింది. సున్నితమైన అంశాలను పోస్ట్ చేసేటప్పుడు ముందు వాటిని నిర్ధారించుకోవాలని చెప్పింది. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారంలోకి తెస్తే చట్టప్రకారం శిక్షార్హులు అవుతారని హెచ్చరించింది. తెలిసీ తెలియక తప్పుడు వార్తల్ని షేర్ చేసినా, ప్రజల్ని తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేసినా ఇబ్బందులపాలవ్వాల్సి వస్తుందని చెప్పింది.

**మనమేం చేయాలి..?** యుద్ధం నేపథ్యంలో దాదాపుగా ప్రజలంతా మీడియాకు అతుక్కుపోతున్నారు. చాలామంది సోషల్ మీడియాలో వచ్చే వార్తల్ని షేర్ చేస్తున్నారు, తమ వాట్సప్ స్టేటస్ లలో పెడుతున్నారు. అయితే మనం చూసే ప్రతి వార్త నిజం కాకపోవచ్చు, వాటిల్ని నిర్ధారించుకున్న తర్వాతే మనం నమ్మాలి, అధికారిక న్యూస్ సోర్స్ ల ద్వారానే ఈ నిర్ధారణ జరగాలి. తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే వార్తల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే ఇలాంటి వాతావరణంలో మరింత ఉద్రిక్తతలు తలెత్త వచ్చు. శత్రుదేశాల పన్నాగం కూడా ఇదే. అందుకే ఉద్రిక్తతలు

# భారత్‌ను లక్ష్యంగా 300-400 డ్రోన్లను ఉపయోగించిన పాక్

**కొనసాగుతున్న భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు - తాజాగా ఆపరేషన్ సిందూర్ వివరాలను వెల్లడించిన అధికారులు**



న్యూఢిల్లీ : హల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్–పాక్ మధ్య ఆందోళనకర పరిస్థితులు కొనసాగుతున్నాయి. తాజాగా ఆపరేషన్ సిందూర్ వివరాలను కేంద్రం వెల్లడించింది. జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్న పాక్ క్షిపణులు, డ్రోన్లను భారత వైమానిక దళం అడ్డుకుంది.

భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని లేహ్ నుంచి సర్ క్రీక్ వరకు 36 ప్రాంతాల్లో పాకిస్థాన్ 300 నుంచి 400 డ్రోన్లను ప్రయోగించిందని భారత్ శుక్రవారం తెలిపింది. భటిండా మిలిటరీ స్టేషన్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి ఒక ‘పాకిస్థాన్ సాయుధ మానవరహిత వైమానిక వాహనాన్ని పంపారు. ఆ ప్రయత్నాన్ని విఫలం చేశాం.’ అని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాకు తెలిపారు.

పాకిస్థాన్ దాడికి ప్రతిస్పందనగా ఆ దేశం అంతటా నాలుగు వైమానిక రక్షణ స్థావరాలపై భారతదేశం సాయుధ డ్రోన్లను ప్రయోగించిందని, ఒక డ్రోన్ ఎయిర్ డిఫెన్స్ రాడార్ వ్యవస్థను విజయవంతంగా నాశనం చేసిందని వ్యోమికా చెప్పారు.

మే 8, 9 తేదీల మధ్య రాత్రి సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి పాకిస్తాన్ చూసిందని కేంద్రం తెలిపింది.భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా దాడులు జరిగాయి. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియే తయారీ డ్రోన్లను ప్రయోగించినట్టుగా కర్నల్ సోఫియా ఖురేషీ చెప్పారు. గత రాత్రి భారత స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి పాకిస్థాన్ చేసిన ప్రయత్నాలకు భారత సాయుధ దళాలు సమర్థవంతంగా ప్రతిస్పందించాయని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చెప్పారువందల సంఖ్యలో క్షిపణులు, సూసైడ్ డ్రోన్లు, ఫైటర్‌జెట్లతో మన దేశంపైకి యుద్ధానికి దిగింది. వాటన్నిటినీ కూల్చేశామని ఆపరేషన్ సిందూర్ అప్‌డేట్స్‌ను మీడియాకు వివరించారు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు. ఈ సందర్భంగా పాక్ దాడి వెనుక ఉన్న కుట్రను కూడా వెల్లడించింది

**పాక్ అందుకే అటాక్ :** భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను టెస్ట్ చేసేందుకే పాకిస్తాన్ ఇలా వందలాది డ్రోన్లను ఇండియా మీదకు వదిలిందని %వీజూా% తెలిపింది. మన గగనతల రక్షణ వ్యవస్థ ఎక్కడెక్కడ మోహరించి ఉంది? ఎలా పని చేస్తుంది? దాని సామర్థ్యం ఎంత? ఇలా నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా పాక్ డ్రోన్ అటాక్ చేసిందని వెల్లడించింది. అవన్నీ టర్కీ తయారీ డ్రోన్లుగా గుర్తించారు. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లో దాడులకు ప్రయత్నించగా.. అన్నిటినీ నేలమట్టం చేశామని ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోందని ఆరోపించారు. గురుద్వారాలపై అటాక్ చేసి దేశంలో హిందూ, సిక్కు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా పాక్ చేస్తున్న కుట్రను బయటపెట్టారు.

**పాక్ కుట్ర ఇదే..** ఇదే సమయంలో పాకిస్తాన్ మరో కుట్రకు కూడా ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. మన దేశంపై దాడి చేసిన సమయంలో.. కరాచీ, లాహోర్ మధ్య పౌర విమానాలను రొటీన్‌గానే నడిపింది.

ఇక్కడే పాక్ కుట్ర బయటపడింది. ఇండియా మీద దాడులకు తెగబడిన తర్వాత.. మన నుంచి రివేంజ్ అటాక్ జరుగుతుందని ఊహించింది. అలా జరగకుండా అడ్డుకునేందుకే.. కావాలనే కరాచీ, లాహోర్ రూట్‌లో ప్యాసింజర్ విమానాలను రన్ చేసిందని ఆర్మీ తెలిపింది. మనం రివర్స్ అటాక్ చేయకుండా.. ప్యాసింజర్ ఫ్లైట్స్‌ను రక్షణ కవచంగా వాడుకున్నట్టు గుర్తించింది.

గురుఎారం రాత్రి 8 గంటల నుంచి 11 గంటల 30 నిమిషాల మధ్య పాకిస్తాన్ 400 డ్రోన్లతో దాడులు చేసింది. ఈ డ్రోన్లను %హ%400 డిఫెన్స్ వ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంది. దేశీయంగా తయారు చేసిన ఆకాశ్ క్షిపణులతో భారత వైమానిక రక్షణ వ్యవస్థ శత్రుదేశ డ్రోన్లను నేల కూల్చింది. భయంకర పరిస్థితి నుంచి భారతీయులను %హ%400 రక్షణ వ్యవస్థ రక్షించింది అని భారత ఆర్మీ ప్రకటించింది. భారత సైనిక, పౌర స్థావరాలు టార్గెట్‌గా చేసుకొని వెంట నిరంతరాయంగా కాల్పులు జరుపుతోంది పాపిస్తాన్..

# 24 ఎయిర్‌పోర్టులు బంద్

**ప్రకటించిన పౌర విమానయాన మంత్రిత్వ శాఖ..**



న్యూఢిల్లీ : భారత్– పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సరిహద్దు రాష్ట్రాల్లోని 24 విమానాశ్రయాలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. మే 15వ తేదీ వరకు ఇది అమలులో ఉంటుందని పేర్కొనింది. అయితే, ఇప్పటికే పలు విమానయాన సంస్థలు ఈ విమానాశ్రయాలకు తమ విమానాలను రద్దు చేసుకున్నాయి. జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, చండీగఢ్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్‌లకు తమ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. యుద్ధ ప్రభావిత ప్రాంతాలకు విమానాలను రద్దు చేయడంతో ప్రయాణీకులకు పూర్తి నగదును వాపసు చేయడం లేదా రీబుక్ నుంచి మినహాయింపును అందిస్తామని ఎయిర్ ఇండియా ప్రకటించింది.

ఇక, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారతదేశం ఖచ్చితమైన దాడి ప్రారంభించింది. ఆ తర్వాత పాకిస్తాన్ ప్రతీకార చర్యలకు దిగింది. దీంతో జమ్మూ, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఇస్లామాబాద్ డ్రోన్, క్షిపణి దాడులకు దిగింది. వీటిని భారత రక్షణ వ్యవస్థలు సక్సెస్ ఫుల్ గా అడ్డుకున్నాయి. అయితే, ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని విమానయాన రంగంలో భద్రతను పెంచారు. విమానయాన సంస్థలు ప్రయాణీకులు బయలుదేరడానికి కనీసం మూడు గంటల ముందు ఎయిర్ పోర్టులకు చేరుకోవాలని సూచించాయి.

**మూసివేసిన విమానాశ్రయాలు ఇవే..**

పంజాబ్: అమృత్‌సర్, లూధియానా, పాటియాలా, భటిండా, హల్వారా, పఠాన్‌కోట్
హిమాచల్ ప్రదేశ్: భుంటార్, సిమ్లా, కాంగ్రా–గగ్గల్
చండీగఢ్: చండీగఢ్
జమ్మూ %డ% కాశ్మీర్: శ్రీనగర్, జమ్మూ
లడఖ్: లెహ్
రాజస్థాన్: కిషన్‌గఢ్, జైసల్మేర్, జోధ్‌పూర్, బికనీర్
గుజరాత్: ముంద్రా, జామ్‌నగర్, హిరాసర్, పోర్‌బందర్, కేశోద్, కాండ్లా, భుజ్

# పాక్ జెండాను దించేసిన బలూచిస్థాన్

**తమ జెండా ఎగరేసిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ**
**ప్రావిన్స్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్న బలూచిస్థాన్ గ్రూపులు**

బలూచిస్థాన్ ః పాకిస్థాన్ దాడి ప్రయత్నాలను భారత్ తిప్పికొడుతోంది. అయితే ఈలోగా ఆ పాక్‌లో కొత్త విపత్తు వచ్చి పడింది. దశాబ్దాలుగా పాకిస్తాన్ నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న బలూచిస్థాన్ ఇప్పుడు తిరుగుబాటును తీవ్రతరం చేసింది. తిరుగుబాటు సంస్థ బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన వారు కూడా స్వాతంత్ర్య పతాకాన్ని ఎగురవేసే అవకాశం కోసం చూస్తున్నారు.

బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు బలూచ్ తిరుగుబాటు సంస్థలకు చెందిన మూడు గ్రూపులు ప్రకటించాయి. ఈ ప్రదేశాల్లో బలూచిస్థాన్ జెండాలను కూడా ఎగురవేశాయి. పాకిస్థాన్ జెండాలను దించి బలూచిస్థాన్ జెండాలను ఎగురవేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

గురువారం బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ రెండు చోట్ల పాక్ సైన్యంపై దాడులు చేసింది. వీటిలో ఒకటి రిమోట్ బాంబు దాడి, దీనిలో సైనిక వాహనాన్ని పేల్చివేశారు. ఈ దాడిలో 12 మంది పాక్ సైనికులు మృతి చెందారు. ఈ వీడియోను బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఛానల్ హక్కల్ టీవీలో షేర్ చేసింది. గత కొన్నేళ్లుగా బలూచ్ గ్రూపులు పాక్ భద్రతా దళాలపై దాడులను ముమ్మరం చేసినప్పటికీ గత వారం రోజులుగా దాడులు ఊపందుకున్నాయి. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కూడా అవకాశంగా మలుచుకున్నారు. పాకిస్థాన్‌పై దాడులను తీవ్రతరం చేస్తున్నారు.

గత రెండు రోజుల్లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్‌పై పలు దాడులకు పాల్పడింది. క్వెట్టా అంతటా పలు చోట్ల కాల్పులు జరిగాయి. బలూచ్ రచయిత మీర్ యార్ బలోచ్ ఎక్స్‌లో ఇలా రాశారు. ‘బలూచ్‌లు తమ జెండాలను ఎగురవేయడం ప్రారంభించారు. పాక్ జెండాలను కిందకు దించుతున్నారు. పాకిస్థాన్‌లోని రాయబార కార్యాలయాలను మూసివేసి కొత్త దేశమైన బలూచిస్థాన్‌కు తరలివెళ్లాల్సిన సమయం ఆసన్నమైంది. పాకిస్థాన్‌కు వీడ్కోలు, బలూచిస్థాన్‌కు స్వాగతం.’ అని మీరు రాశారు.



బలూచిస్థాన్‌లో తమ ప్రభుత్వం, సైన్యం నియంత్రణ అంతమవుతోందని పాక్ మాజీ ప్రధాని షాహిద్ ఖాకన్ అబ్బాసీ అన్నారు. బలూచిస్థాన్‌లో ఎలాంటి భద్రతా ఏర్పాట్లు లేకుండా ప్రభుత్వం, సైన్యంలోని సీనియర్లు చాలా దూరం వెళ్లలేరని అబ్బాసీ అన్నారు. అంతేకాదు బలూచిస్థాన్ గురించి ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన సవాలు చేశారు.

# దౌత్యపరంగా ఉద్రిక్తతలు తగ్గించుకోవాలి

**పాక్ ప్రధానికి నవాజ్ షరీఫ్ కీలక సలహా..**

పెషవర్ : పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గురువారం సాయంత్ర పాకిస్తాన్ వందలాది డ్రోన్లతో, క్షిపణులతో భారత్‌పై అటాక్ చేయడంతో ఇరు దేశాల మధ్య యుద్ధ తరహా పరిస్థితులు నెలకున్నాయి. ఇదిలా ఉంటే, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కి, ఆయన సోదరుడు, మాజీ ప్రధాని అయిన నవాజ్ షరీఫ్ కీలక సూచనలు చేశారు. పెరుగుతున్న ఉద్రిక్తతల్ని తగ్గించుకోవడానికి దౌత్యపరమైన విధానం అవసరమని సలహా ఇచ్చినట్లు దిఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ నివేదించింది.

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, భారత్ సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకున్న తర్వాత లండన్‌లో ఉన్న నవాజ్ షరీఫ్ పాకిస్తాన్ తిరిగి వచ్చారు. రెండు అణ్వాయుధ దేశాల మధ్య శాంతి పునరుద్ధరించడానికి అందుబాటులో ఉన్న అన్ని దౌత్య వనరులను ఉపయోగించుకోవాలని ప్రధానికి సూచించినట్లు సమాచారం. 2023 ఏడాదిలో నవాజ్ షరీఫ్ మాట్లాడుతూ, భారత్‌తో మంచి సంబంధాలు కలిగి ఉండటం గురించి ప్రస్తావించారు. కార్గిల్ యుద్ధాన్ని వ్యతిరేకించినందు వల్లే 1999లో తన ప్రభుత్వాన్ని తొలగించినట్లు చెప్పారు. 1999లో పర్వేజ్ ముషారఫ్ సైనిక తిరుగుబాటు కారణంగా నవాజ్ షరీఫ్ ప్రభుత్వం కూలిపోయింది.



తన ప్రభుత్వ హయాంలో అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి లాహోర్ వచ్చారని, అయితే, కార్గిల్ రూపంలో తాము ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించామని నవాజ్ షరీఫ్ అన్నారు.

# ఐసిఐసిఐ లాంబార్డ్ సిఐ ఆర్ఐ 2024

భారతీయులు అల్లకల్లోలం నుండి బయటపడటమే కాకుండా, ఆ పరిస్థితుల్లో కూడా అభివృద్ధి చెందడానికి వ్యవస్థలను సమర్థవంతంగా నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఫ్రాస్ట్ & సుల్లివన్ సహకారంతో ఐసిఐసిఐ లోంబార్డ్ అభివృద్ధి చేసిన కార్పొరేట్ రిస్క్ ఇండెక్స్ ఆఫ్ ఇండియా 2024 యొక్క ఐదవ ఎడిషన్ తాజాగా విడుదలైంది. దీని ప్రకారం, భారతీయ కంపెనీలు రిస్క్ నిర్వహణలో తమ విధానాన్ని మెరుగుపర్చినట్లు వెల్లడైంది. 2023 లో CIRI స్కోర్ 64 ఉండగా, 2024 లో అది 65 కు పెరిగినట్లు ఈ నివేదిక ంది.

సందీప్ గోరాడియా–చీఫ్ కార్పొరేట్ సొల్యూషన్స్, ఇంటర్నేషనల్, బాంకష్యూరెన్స్, ఐసిఐసిఐ లోంబార్డ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నట్లుగా, భారతీయ కంపెనీలు ఇకపై రిస్క్‌కు కేవలం ప్రతిస్పందించడం కాకుండా, వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి. కార్పొరేట్ ఇండియా రిస్క్ ఇండెక్స్ ద్వారా ప్రదర్శించిన మెరుగుదల ఈ పురోగతిని స్పష్టం చేస్తోంది. సవాళ్లు పెరుగుతున్నప్పటికీ, ఈ వృద్ధి ధోరణి బలమైన రిస్క్ తగ్గించే ఫ్రేమ్వర్క్ వైపు చురుకైన మార్పును ప్రతిబింబిస్తుంది. దీర్ఘకాలిక స్థితిస్థాపకత వైపు మార్పును చూస్తున్నాము, ఇక్కడ AI, సుస్థిరత మరియు డిజిటల్ చురుకుదనం ఇప్పుడు కార్పొరేట్ వ్యూహానికి పునాది గా నిలుస్తున్నాయి. ICICI లాంబార్డ్లో, ప్రభావవంతమైన రిస్క్ గవర్నెన్స్ కేవలం సమ్మతి ప్రక్రియ మాత్రమే కాదు, అది స్థిరమైన వృద్ధికి దోహదపడుతుందని మేము విశ్వసిస్తు న్నాము. ఈ మార్గంలో భారతీయ కంపెనీలు మరింత బలంగా ముందుకువెళ్తున్నాయి."

## కెనరా రోబెకో మల్టీ అసెట్ అలోకేషన్ ఫండు విడుదల

ముంబై : భారతదేశంలోని రెండవ ప్రాచీన ఆస్తి నిర్వాహకుడైన కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్, మార్కెట్లు బాగా పనిచేస్తున్నప్పుడు ఆల్ఫాను ఉత్పత్తి చేయడం మరియు మార్కెట్ ఒడిదుడుకులు ఉన్న కాలాల్లో నష్టభయాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్న ఓపెన్–ఎండ్ హైబ్రిడ్ ఫండ్ అయిన కెనరా రోబెకో మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ను ఈరోజు విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈక్విటీ – ఈక్విటీ సంబంధిత సాధనాలు, రుణం %ఒ% మనీ మార్కెట్ సాధనాలు, గోల్డ్ ఇటిఎఫ్లు మరియు సిల్వర్ ఇటిఎఫ్లలో పెట్టు బడి పెట్టే ఓపెన్–ఎండ్ పథకం, ఈ ఫండ్ . యాక్టివ్ మల్టీ అసెట్ కేటాయిం పు వ్యూహం మార్కెట్ పరిస్థితులను అధిగమించటం లక్ష్యంగా పెట్టుకుంది. మారుతున్న ఆర్థిక కారకాలకు ప్రతిస్పందనగా ఆస్తి తరగతుల కాలానుగుణ ఆప్టిమైజేషన్, సంపాదన ఊపందుకోవడం, మార్కెట్ వాల్యుయేషన్ మరియు ఈక్విటీ రిస్క్ ప్రీమియం, పోర్ట్ఫోలియో అలైన్మెంట్ను సులభతరం చేయడంపై ఈ ఫండ్ దృష్టి పెడుతుంది. కొత్త ఫండ్ ఆఫర్ ) మే 9, 2025న సబ్స్క్రిప్షన్ కోసం తెరవబడింది మే 23, 2025న ముగుస్తుంది.

## విజయవాడలో సేఫెక్స్ ప్రెస్ అల్ట్రా-మోడరన్ లాజిస్టిక్స్ పార్క్



విజయవాడ : భారతదేశంలోని ప్రముఖ సరఫరా చైన్ మరియు లాజిస్టిక్స్ కంపెనీ అయిన సేఫెక్స్ప్రెస్ , ఆంధ్ర ప్రదేశ్లోని విజయవాడలో తమ అత్యాధునిక లాజిస్టిక్స్ పార్కును ప్రారంభించింది. వ్యూహాత్మకంగా చెన్నై – కోల్కతా నేషనల్ హైవే –16, సవరగూడెం, గన్నవరం మండలం, కృష్ణా, విజయవాడలో ఉన్న ఈ సౌకర్యం, ఈ ప్రాంతంలో లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది. సేఫెక్స్ప్రెస్ నుండి సీనియర్ ఉన్నతాధికారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. 3.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న విజయవాడ సౌకర్యం అధునాతన ట్రాన్స్షిప్‌మెంట్ మరియు 3%పీూ% సామర్థ్యాలను కలిగి ఉంది. ఈ ప్రాంతంలో వ్యాపారాల పెరుగుతున్న గిడ్డంగి , పంపిణీ అవసరాలకు మద్దతు ఇవ్వడానికి, వేగవంతమైన మరియు మరింత సమర్థవంతమైన సరఫరా చైన్ కనెక్టివిటీని నిర్ధారిస్తూ ఇది రూపొందించబడింది. క్రాస్–డాక్ సెటప్ 100 కంటే ఎక్కువ వాహనాలను ఒకేసారి లోడ్ చేయడానికి మరియు అన్‌లోడ్ చేయడానికి అనుమతిస్తుంది.

విజయవాడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరం కావటం తో పాటుగా ఒక ప్రధాన వాణిజ్య కేంద్రంగా వెలుగొందుతుంది, ఇది వస్త్రాలు, వ్యవసాయ–ప్రాసెసింగ్, ఆటోమొబైల్ బాడీ బిల్డింగ్ మరియు ఫార్మాస్యూటికల్స్ వంటి విభిన్న పరిశ్రమలకు ప్రసిద్ధి చెందింది. అద్భుతమైన రవాణా కనెక్టివిటీ, వ్యవసాయ ప్రాంతాలకు సమీపంలో ఉండటం వల్ల నగరం ప్రయోజనం పొందుతుంది. అభివృద్ధి చెందుతున్న ఐటి , నిర్మాణ పరిశ్రమలు కూడా నగరం యొక్క వేగవంతమైన ఆర్థిక వృద్ధికి , పట్టణ అభివృద్ధికి దోహదపడుతున్నాయి. ఈ సౌకర్యం ఆధునిక అగ్నిమాపక వ్యవస్థలు మరియు అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి శిక్షణ పొందిన సిబ్బందిని కలిగి ఉంది. ఈ సౌకర్యం వద్ద క్రమబద్ధీకరించబడిన కార్యకలాపాలు ఆంధ్రప్రదేశ్ నుండి పలు గమ్యస్థానాలకు వేగవంతమైన రవాణా సమయాలను నిర్ధారిస్తాయి.

## తెలంగాణవ్యాప్తంగా మరింత అందుబాటులో ఎస్బీఐ లైఫ్ బీమా



తెలంగాణ: భారతదేశపు అత్యంత విశ్వసనీయ ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, తెలంగాణలో కొత్త బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలోని వినియోగ దారులకు బీమాను మరింత అందుబాటులోకి తెచ్చింది. కేవలం జీవితాలకే కాకుండా జీవనోపాధు లకు కూడా భద్రత కల్పించే అవసర–ఆధారిత బీమా పథకాలతో అందరికీ సాధికారత కల్పించాలన్న కంపెనీ చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మెయిన్రోడ్ ఓల్డ్ సెంటర్లోని రాజబాపయ్యగారి వీధి పక్కన D.No. 7–120/2, ఫస్ట్ ఫ్లోర్లో కొత్త శాఖ ఏర్పాటు చేయబడింది. ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ తెలంగాణ రీజనల్ డైరెక్టర్ అభిషేక్ కర్ మజుందార్ ఈ శాఖను ప్రారంభించారు. ఆర్ఎం ఏజెన్సీ . పి. వంశీధర్ రెడ్డిబీ డిఆర్ ఎం. టిఎస్ రవీందర్ ఎప్పా , ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫ్లిప్‌కార్ట్‌లో ఒప్పో కె 13 కు అత్యధిక రేటింగ్




ఒప్పో తన తాజా స్మార్ట్ ఫోన్ ఒప్పో కె 13 కోసం ఒక ప్రధాన మైలురాయిని ప్రకటించింది, ఇది ఫ్లిప్‌కార్ట్‌లో తన విభాగంలో ఇటీవల ప్రారంభించిన పరికరాలలో అత్యధిక రేటింగ్ పొందిన స్మార్ట్‌ఫోన్‌గా మారింది, అధికారికంగా ప్రారంభించిన రెండు వారాల తర్వాత ఆకట్టుకునే 4.6–స్టార్ రేటింగ్‌ను సంపాదించింది. అసాధారణ ధర వద్ద ఓవర్‌పవర్డ్ పనితీరును అందించినందుకు ప్రచారం చేయబడిన ఒప్పో కె 13 భారతదేశం అంతటా వినియోగదారుల నమ్మకాన్ని త్వరగా గెలుచుకుంది. గేమర్స్ మరియు టెక్ ఔత్సాహికుల నుండి రోజువారీ వినియోగదారుల వరకు, ఈ పరికరం దాని అసాధారణ పనితీరు, దీర్ఘకాలిక బ్యాటరీ జీవితం, లీనమయ్యే డిస్‌ప్లే మరియు నమ్మదగిన మన్నిక కోసం విస్తృత ప్రశంసలను అందుకుంటోంది – అన్నీ ₹20,000 కంటే తక్కువ ధరకే.

ఒప్పో ఇండియా ఇ–కామర్స్ ఇండియా (స్మార్ట్‌ఫోన్‌లు మరియు లా4ట్ హెడ్ అన్షుమాన్ భట్ మాట్లాడుతూ, "ఫ్లిప్‌కార్ట్‌లో ఒప్పో కె 13 కి వచ్చిన అద్భుతమైన స్పందన, భారతీయ వినియోగదారులు నాణ్యత లేదా విలువపై రాజీపడని అధిక–పనితీరు గల స్మార్ట్‌ఫోన్‌ల కోసం చూస్తున్నారనే మా నమ్మకాన్ని బలపరుస్తుంది. ప్రారంభించిన రెండు వారాల్లోనే దాని విభాగంలో అత్యధికంగా 4.6 రేటింగ్‌ను సాధించడం మాకు గర్వకారణం మరియు మిడ్–రేంజ్ విభాగానికి ఓవర్‌పవర్డ్ అనుభవాలను తీసుకురావడానికి మా ప్రయత్నాలకు ధృవీకరణ. మా వినియోగదారులు మరియు భాగస్వాములు వారి నమ్మకానికి మేము కృతజ్ఞులం, మరియు ఆన్‌లైన్ స్థలంలో ఆవిష్కరణ మరియు ప్రాప్యత యొక్క సరిహద్దులను ముందుకు తీసుకెళ్లడానికి మేము కట్టుబడి ఉన్నాము. అన్నారు.

## జికెబి ఆప్టికల్స్ స్టోర్‌లో పాట్ కమ్మిన్స్



హైదరాబాద్ ం ప్రపంచ క్రీడలు మరియు ఫ్యాషన్‌ల యొక్క ఉత్కంఠభరితమైన మిశ్రమంలో, 60 సంవత్సరాలకు పైగా వారసత్వం కలిగిన ప్రముఖ ఐవేర్ బ్రాండ్ అయిన %+ఖదీ% ఆప్టికల్స్, హైదరాబాద్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లోని తన స్టోర్‌లో ప్రపంచ క్రికెట్ ఐకాన్ పాట్ కమ్మిన్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది.

కారెరా ఐవేర్ యొక్క గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్ అయిన పాట్ కమ్మిన్స్, ఇటీవల కారెరా యొక్క అధికారిక పంపిణీదారు సఫిలోతో కలిసి %+ఖదీ% ఆప్టికల్స్ స్టోర్‌ను సందర్శించారు. తన సందర్శన సందర్భంగా, కమ్మిన్స్ తన కళ్లజోడు సిగ్నేచర్ కలెక్షన్‌ను అధికారికంగా ఆవిష్కరించారు మరియు ఆ డిజైన్ల వెనుక ఉన్న ప్రేరణ గురించి వివరించారు. కారెరా బ్రాండ్ యొక్క డైనమిక్ మరియు ఆధునిక స్ఫూర్తిని ప్రతిబింబించే తన వ్యక్తిగత శైలి ఎంపికలను హైలైట్ చేస్తూ, కారెరా యొక్క తాజా కళ్లజోడు కలెక్షన్‌లను కూడా ఆయన పరిశీలించారు.

# భారత్-పాక్ ఉద్రిక్తతల ఎఫెక్ట్: సెన్సెక్స్ 880 పాయింట్లు డౌన్

## సెన్సెక్స్ 880 పాయింట్లు, నిఫ్టీ 265 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు దేశీయ స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులకు యత్నించడంతో భారత్ వాటిని సమర్థంగా తిప్పికొట్టింది. ఇవి మరింత తారస్థాయికి చేరొచ్చన్న భయాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు క్షీణించాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో వం–సగా రెండో రోజూ మన సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోయి.. మళ్లీ 80వేల దిగువకు చేరగా.. నిఫ్టీ 24వేల కాస్త ఎగువన ముగిసింది. భారత్–పాక్ నడుమ ఉద్రిక్తతల వేళ విమాన యానం, టూరిజం, రియాల్టీ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అదే సమయంలో డిఫెన్స్ సంబంధిత స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. డ్రోన్ల తయారీ కంపెనీ ఐడియా ఫోర్జ్ షేర్లు ఏకంగా 18 శాతం మేర పెరిగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ ఫ్లాట్‌గా ముగియగా.. స్మాల్‌క్యాప్ సూచీ 0.61 శాతం మేర నష్టోయింది. మార్కెట్ ఒడుదొడుకులను సూచించే ఇండియా విక్స్ 2.98 శాతం పెరిగి 21.63కు చేరింది. ఇంట్రాడేలో 8 శాతం వరకు పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 78,968.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,334.81) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే చలించింది. ఇంట్రాడేలో 78,968.34 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 880.34 పాయింట్ల నష్టంతో 79,454.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 265 పాయింట్ల నష్టంతో 24,008.00 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి 85.41గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టైటాన్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 3,329 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# తొలి త్రైమాసికంలో కెనరా బ్యాంక్ నికర లాభం 5 వేల కోట్ల పైనే



ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ 2024–25 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికం (క్యూ4)లో ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. జనవరి–మార్చి త్రైమా సికానికి గాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.5,070.19 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2023–24 ఆర్థిక సంవ త్సరం ఇదే కాలం (రూ.3,951.76 కోట్లు)తో పోల్చితే లాభం 28 శాతం వృద్ధి చెందిం ది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం కూడా రూ.37,429.90 కోట్ల నుంచి రూ.40,256.19 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో ప్రొవిజనింగ్స్ తగ్గటం, కీలకేతర ఆదాయాలు పెరగటం ఎంతగానో కలిసి వచ్చిం దని కెనరా బ్యాంక్ ఎండీ, సీఈఓ కే సత్య నారాయణ రాజు వెల్లడించారు. కాగా స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన బ్యాంక్ నికర లాభం 33 శాతం వృద్ధితో రూ.3,757.23 కోట్ల నుంచి రూ.5,002.66 కోట్లకు పెరిగింది. స్టాండ్‌ఎలోన్ ఆదాయం కూడా రూ.34,025.18 కోట్ల నుంచి రూ.37,352. 80 కోట్లకు చేరుకుంది. సమీక్షా కాలంలో బ్యాంక్ రుణవృద్ధి రేటు 11 శాతం పెరిగిన ప్పటికీ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 1.44 శాతం తగ్గుదలతో రూ.9,442 కోట్లుగా నమోదైందని కెనరా బ్యాంక్ పేర్కొంది. దీంతో నికర వడ్డీ మార్జిన్ 0.25 శాతం తగ్గి 2.80 శాతానికి చేరుకుందని తెలిపింది. మరోవైపు మార్చి త్రైమాసికంలో వడ్డీయేతర ఆదాయం 21.74 శాతం వృద్ధితో రూ.6,351 కోట్లుగా నమోదైంది. రైటాఫ్ చేసిన ఖాతాల నుంచి రికవరీలు 30 శాతం పెరుగుదలతో రూ.2,471 కోట్లకు చేరుకోవటం ఇందుకు కారణమని బ్యాంక్ పేర్కొంది. ఇదే సమయంలో ట్రెజరీ ఆదాయం కూడా 15 శాతం వృద్ధితో రూ.995 కోట్లకు చేరుకున్నాయి. మరోవైపు మొండి బకాయిల (ఎన్పీఏ) కోసం చేసిన కేటాయింపులు కూడా రూ.2,483 కోట్ల నుంచి రూ.1,831 కోట్లకు తగ్గినట్లు తెలిపింది. మార్చి త్రైమాసికంలో బ్యాంక్ స్థూల ఎన్పీఏలు 4.23 శాతం నుంచి 2.94 శాతానికి తగ్గగా నికర ఎన్పీఏలు 1.27 శాతం నుంచి 0.70 శాతానికి తగ్గాయి. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.17,539.62 కోట్లుగా నమోదైంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో లాభం రూ.15,278.57 కోట్లుగా ఉంది. ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో 2024–25 ఆర్థిక సంవత్సరాగానికి గాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు 200 శాతం (రూ.4) డివిడెండ్ను డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

# జియో స్టార్ జీతో ధన్ ధనా ధన్ ఎస్యువి విజేత




టాటా ఐపిఎల్ 2025 సీజన్ వేగం పుంజుకుని, జట్లు ప్లే–ఆఫ్లకు చేరుకుంటున్న తరుణంలో, %జీఱశీఖీఠీ% ఈరోజు జియో హాట్ స్టార్ లో దాని ప్రసిద్ధ ప్రిడిక్ట్–అండ్–విన్ ఫ్యాన్ ఎంగేజ్మెంట్ పోటీ జీతో ధన్ ధనా ధన్ విజేతను ప్రకటించింది. ఈ సీజన్లో ఫ్రీ–టు–ప్లే పోటీ నుండి ఓవ్యువి గెలుచుకున్న మొదటి వ్యక్తి. ఒడిశాలోని భద్రక్కు చెందిన రాజ్కిషోర్ ఖుంటియా, జీతో ధన్ ధనా ధన్ వీక్షకులకు బహుమతులు, బ్రాండ్ కూపన్లను గెలు చుకునే అవకాశాన్ని కల్పిస్తుంది, అదే సమయంలో రియల్–టైమ్ ప్రిడిక్షన్ ఆధారిత మరియు ట్రివియా ప్రశ్నలతో టిటా ఐపిఎల్ ని ప్రత్యక్షంగా చూస్తుంది,

హార్దిక్ పాండ్యా మరియు ముంబై ఇండియన్స్ అభిమాని అయిన ఖుంటియా ఒక ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు మరియు జియో హాట్స్టార్లో క్రికెట్ మరియు ఇతర క్రీడా కంటెంట్ను చూస్తూ తన ఖాళీ సమయాన్ని గడుపుతున్నాడు.

"నేను ఒక ఎస్యువిని గెలుచుకున్నందుకు చాలా సంతోషంగా మరియు ఉత్సాహంగా ఉన్నాను" అని ఖుంటియా వ్యక్తం చేశాడు. "జీతో ధన్ ధనా ధన్ గురించి గ్రామస్తుల ద్వారా తెలుసుకున్నాను. వారిలో చాలా మంది ఆడటం నేను చూశాను, అది నాకు ఆసక్తిని కలిగించింది, ముఖ్యంగా ఇది ఉచితం మరియు ఉపయోగించడానికి సులభమైనది కాబట్టి. ఆ తర్వాత, నేను జియో హాట్స్టార్ అప్లికేషన్ను డౌన్లోడ్ చేసుకుని పోటీని ఆడటం ప్రారంభించాను." అన్నారు.

# ఉగ్రవాదంపై భారత్ చర్యకు ప్రపంచవ్యాప్త మద్దతు




న్యూఢిల్లీ మే 7 తెల్లవారుజామున, భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ను ప్రారంభించాయి – ఇది పాకిస్తాన్లోని సరిహద్దు వెంబడి తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై సమన్వయంతో 24 హై–ప్రెసిషన్ దాడుల శ్రేణి. ఈ ఆపరేషన్ గత నెల లో పహల్గామ్లో జరిగిన క్రూరమైన ఉగ్రవాద దాడికి ప్రత్యక్ష ప్రతిస్పందన, ఇది అనేక మంది ప్రాణాలను బలిగొంది జాతీయ ఆగ్రహాన్ని రేకెత్తించింది. భారతదేశం దృఢ సంకల్పాన్ని పున రుద్ఘాటిస్తూ, రక్షణ మంత్రిత్వ శాఖ, "దాడికి బాధ్యులు జవాబుదారీగా ఉంటారు" అని పేర్కొంది.

అంతర్జాతీయ ప్రతిస్పందన ఆందోళన, జాగ్రత్త మరియు విరుద్ధమైన వైఖరిల మిశ్రమంగా ఉంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హింసపై విచారం వ్యక్తం చేశారు ఉద్రిక్తతను తగ్గించా లని పిలుపునిచ్చారు, పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో కూడా ఈ భావనను ప్రతిధ్వనించారు. రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా రెండు దేశాలు కూడా పరిస్థితి అంచున నుంచి వెనక్కి తగ్గాలని కోరారు, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్–నోయెల్ బారోట్ ఒక ఇంటర్వ్యూలో పౌర ప్రాణాలను కాపాడాల్సిన మరియు మరింత ఉద్రిక్తతను నివారించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. జపాన్ చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ యోషిమాసా హయాషి మరియు యుఎఇ విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ కూడా దౌత్యం మరియు సంభాషణ మాత్రమే స్థిరమైన మార్గంగా ముందుకు సాగాలని నొక్కి చెప్పారు.

సాధారణ సంయమనం కోసం పిలుపుల మధ్య, కొన్ని దేశాలు దృఢమైన వైఖరిని అవలంబించాయి. భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ భారతదేశానికి నిస్సందేహంగా మద్దతు ప్రకటించారు, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు మరియు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తనను తాను రక్షించుకునే భారతదేశం యొక్క హక్కును ధృవీకరించారు. దీనికి విరుద్ధంగా, చైనా ఆందోళన వ్యక్తం చేసింది కానీ భారతదేశం యొక్క చర్యలను "విచారకరం" అని వర్ణించింది, ఇది అసమ్మతిని సూచిస్తుంది. టర్కీ మరింత ముందుకు వెళ్లి, పాకిస్తాన్ వైపు మొగ్గు చూపింది మరియు దాడులను "ప్రకోపించని దురాక్రమణ" అని పేర్కొంది

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ ప్రపంచ దృక్పథాన్ని జోడించారు, రెండు వైపుల నుండి గరిష్ట సంయమనాన్ని కోరారు మరియు ప్రపంచం రెండు అణ్వాయుధ దేశాల మధ్య ఘర్షణను భరించలేదని హెచ్చరించారు.

ఈ ఆపరేషన్ తర్వాత భారతదేశం తన దౌత్యపరమైన చర్యలలో చురుగ్గా వ్యవహరిస్తోంది. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఖతార్ ప్రధాన మంత్రి మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహమాన్ బిన్ జాసిమ్ అల్ థానితో మాట్లాడారు. ఇంతలో, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అమెరికా, యుకె, సౌదీ అరేబియా, యుఎఇ, జపాన్, రష్యా, చైనా మరియు ఫ్రాన్స్ దేశాలలోని తన సహచరులతో మాట్లాడారు, వీరిలో అమెరికా విదేశాంగ కార్యదర్శి రూబియో మరియు యుఎఇ షేక్ తహ్నూన్ ఉన్నారు.

# మిలియన్ మైండ్స్ టెక్ సిటీ ఆవిష్కరించిన గణేష్ హౌసింగ్ కార్పొరేషన్



హైదరాబాద్ : గుజరాత్ ఐటి /ఐటీఈఎస్ పాలసీ 2022–27 కోసం గుజరాత్ ప్రభుత్వం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ భాగస్వామ్యంతో గణేష్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ తమ మూడవ రోడ్షోను హైదరాబాద్లో విజయవంతంగా నిర్వహించింది. అసోచామ్ సహకారంతో హైదరాబాద్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. భారతదేశవ్యాప్తం గా 200 కంటే ఎక్కువ ప్రముఖ ఐటి మరియు ఐటీఈఎస్ కంపెనీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ రోడ్ షో లో గణేష్ హౌసింగ్ యొక్క ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, మిలియన్ మైండ్స్ టెక్ సిటీని హైదరాబాద్ టెక్ నెట్వర్క్కు పరిచయం చేయటం తో పాటుగా గుజరాత్ పరివర్తనాత్మక కార్యక్రమాలు మరియు విధానాలను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో అసోచామ్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మండలి మాజీ ఛైర్మన్ మరియు ఫీనిక్స్ గ్రూప్ గ్రూప్ డైరెక్టర్ భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ , ఈపిసిఈ ఛైర్మన్ శ్రీ శ్రీకాంత్ బాడిగతో పాటుగా గుజరాత్ ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ముఖ్య కార్యదర్శి మోనా ఖాంధర్, ఐఏఎస్, శ్రీమతి కవితా రాకేష్ షా, ఐఏఎస్ డైరెక్టర్ – డైరెక్టరేట్ ఆఫ్ ఐసిటి %ఒ% ఇ–గవర్నెన్స్, గుజరాత్ ప్రభుత్వం, గిఫ్ట్ సిటీ డైరెక్టర్ – ఐఎఫ్ ఎస్సి విభాగం అధిపతి శ్రీ సందీప్ షా, ఐటి %ఒ% ఐటీఈఎస్ – అసోచామ్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మండలి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ఒ% సిటీఓ , ప్రణవ గ్రూప్, రాంబాబు బూరుగు కన్వీనర్, గణేష్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ అధ్యక్షుడు వీరేన్ మెహతా, ప్రముఖ పరిశ్రమ నాయకులు, విధాన నిర్ణేతలు మరియు గుజరాత్ ప్రభుత్వం నుండి సీనియర్ అధికారులు పాల్గొన్నారు. గుజరాత్ ఐటీ/ఐటీఈఎస్ పాలసీ 2022–27 కింద అందించే వివిధ ప్రోత్సాహకాలపై ఆకర్షణీయమైన సెషన్లు తగిన పరిజ్ఞానం అందించాయి, రాష్ట్రాన్ని అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ హబ్గా నిలిపాయి.

ఈ కార్యక్రమం గురించి గణేష్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ అన్మోల్ పటేల్ తన సంతోషం వ్యక్తం చేస్తూ "భారతదేశంలో ప్రధాన ఐటీ హబ్గా వేగంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతోంది, అనేక ప్రముఖ టెక్ కంపెనీలు నగరంలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తు న్నాయి. ఇక్కడ వాటాదారులను కలుసుకోవటం మరియు మా మిలియన్ మైండ్స్ టెక్ సిటీ విలువ ప్రతిపాదనను ప్రదర్శించడం ఒక వ్యూహాత్మక నిర్ణయం. హైదరాబాద్ రోడ్షోకు లభించిన అఖండ స్పందన మాకు నిజంగా సంతోషంగా ఉంది. తెలంగాణ లోని పరిశ్రమ నాయకులు , వాటాదారులు చూపిన బలమైన నిబద్ధత డిజిటల్ ఆవిష్కరణలను నడిపించడంలో, ప్రతిభను పెంపొందించడంలో మరియు మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధిని సాధించడంలో గుజరాత్ ఐటీ/ఐటీఈఎస్ మరియు జిసిసి విధానాల పరివర్తన సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది. ఈ రోడ్షోలు భారతదేశ సాంకేతిక దృశ్యాన్ని పునర్నిర్మించడంలో సహాయపడే అర్థవంతమైన భాగస్వామ్యాలు మరియు దీర్ఘకాలిక పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తున్నాయని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.

## శ్రీ సిటీలో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ మూడవ తయారీ ప్లాంట్




ఎల్ జి ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ నగరంలో తన కొత్త తయారీ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు, రియల్ టైమ్ గవర్నెన్స్ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రినారా లోకేష్ సమక్షంలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రకటించింది. ఈ కొత్త ప్లాంట్ 2026 చివరి నాటికి కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. శ్రీ సిటీ పారిశ్రామిక ప్రాంతంలో వ్యూహాత్మకంగా ఉన్న ఈ కొత్త తయారీ సౌకర్యం ఎల్ జి ఈఐఎల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ ప్రాంతంలో స్థానిక ఉపాధిని కూడా అనుమతిస్తుంది. ఈ కొత్త ప్లాంట్ భారతదేశంలో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ యొక్క మూడవ ప్లాంట్ అవుతుంది. మిగిలిన రెండు ప్లాంట్లు గ్రేటర్ నోయిడా, ఉత్తర ప్రదేశ్ మరియు పూణే, మహారాష్ట్రలలో ఉన్నాయి. ఈ పెట్టుబడి ఎల్ జి ఎలక్ట్రానిక్స్ యొక్క ప్రపంచ సరఫరా గొలుసులో భారతదేశం యొక్క కీలకమైన కేంద్రంగా ఉన్న సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది. ప్లాంట్ %ూజ% కంప్రెసర్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు మరియు ఎయిర్ కండిషనర్లు వంటి విభిన్న శ్రేణి ఉత్పత్తులను తయారు చేస్తుంది. నారా లోకేష్ సమక్షంలో దక్షిణ కొరియాకు చెందిన సీనియర్ LG ఎలక్ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్‌లతో పాటు ఇతర సీనియర్ ప్రభుత్వ అధికారులు,LG హోమ్ అప్లయన్స్ సొల్యూషన్ కంపెనీ అధ్యక్షుడు లియు జే–చియోల్‌బీ %ూ+% ఎకో సొల్యూషన్ కంపెనీ అధ్యక్షుడు జేమ్స్ లీ మరియు %ూ+జు×ూ% మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్ పాల్గొన్నారు. ఇతర ప్రభుత్వ అధికారులు మరియు సీనియర్ %ూ+జు×ూ% నాయకత్వం కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.

ఏపి సిఎం ఎన్ చంద్రబాబు మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సిటీకి LG ఎలక్ట్రానిక్స్‌ను మేము హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో LG ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ ప్లాంట్ ప్రకటన పరిశ్రమలకు అనుకూలంగా, వ్యాపారాన్ని సులభతరం చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు ప్రపంచ స్థాయి తయారీ కేంద్రాలకు నిలయంగా ఉండటంలో ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలకు నిదర్శనం. బాగా అభివృద్ధి చెందిన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ, గొప్ప కనెక్టివిటీ మరియు వ్యాపార అనుకూల వాతావరణం శ్రీ నగరాన్ని కొత్త ప్లాంట్‌కు ఉత్తమ ప్రదేశంగా మారుస్తాయి." అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు, రియల్ టైమ్ గవర్నెన్స్ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, "LGఎలక్ట్రానిక్స్ తన మూడవ తయారీ కేంద్రానికి శ్రీ సిటీని ఎంచుకోవడం మాకు సంతోషంగా ఉంది. ఇది LG ఎలక్ట్రానిక్స్ భారతదేశం పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం మరియు ఆంధ్రప్రదేశ్‌లోకి ఈ విస్తరణ భారతదేశం అంతటా LG ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుదలను పరిష్కరిస్తుందని నేను విశ్వసిస్తున్నాను." అన్నారు.

## ది ఫ్రేమ్ టీవీల కోసం విజన్ ఏఐని ఆవిష్కరించిన సామ్‌సంగ్




గురుగ్రామ్ : భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ , ఈరోజు దాని అల్ట్రా–ప్రీమియం 2025 మోడళ్ల నియో QLED 8K, "jÎÖ QLED 4K, OLED, QLED టీవీలు మరియు ది ఫ్రేమ్ లైనప్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది విప్లవాత్మకమైన సామ్‌సంగ్ విజన్ ఏఐ టెక్నాలజీని భారతీయ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తుంది. ఈ ఆవిష్కరణలో ప్రధాన ఆకర్షణగా కొత్త సామ్‌సంగ్ విజన్ ఏఐ నిలుస్తుంది, ఇది తదుపరి తరం ఏఐ సామర్థ్యాలతో అసమానమైన గృహ వినోద అనుభవాన్ని అందిస్తుంది. ఆవిష్కరణ పట్ల దాని నిబద్ధతకు కట్టుబడి, సామ్‌సంగ్ యొక్క తాజా శ్రేణి వినియోగదారులు స్క్రీన్‌లతో ఎలా సంభాషిస్తారో పునర్నిర్వచిస్తుంది, వారిని రోజువారీ జీవితాన్ని సుసంపన్నం చేసే తెలివైన సహచరులుగా మారుస్తుంది. సామ్‌సంగ్ విజన్ ఏఐ – అత్యాధునిక సాంకేతిక కార్యాచరణను – వ్యక్తిగతీకరించిన అనుభవంతో గరిష్ట పనితీరు కోసం ఏఐ –మెరుగైన చిత్రం మరియు ధ్వనిని జత చేస్తుంది. సామ్‌సంగ్ విజన్ ఏఐ మూడు స్తంభాలపై నిర్మించబడింది.

"భారతీయ ఇళ్లలో టెలివిజన్ పాత్ర అభివృద్ధి చెందుతూనే ఉంది– ఇది ఇకపై కంటెంట్‌ను చూడటం గురించి మాత్రమే కాదు, కనెక్ట్ చేయబడిన, తెలివైన జీవనశైలిని ప్రారంభించడం గురించి. మా విస్తృత ప్రీమియం శ్రేణిలో సామ్‌సంగ్ విజన్ ఏఐ పరిచయంతో, అద్భుతమైన విజువల్స్‌కు మించి భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న టీవీ అనుభవాన్ని మేము అందిస్తున్నాము. సామ్‌సంగ్ విజన్ ఏఐ నిజంగా వ్యక్తిగతీకరించిన, ఏఐ–ఆధారిత స్క్రీన్ అనుభవాన్ని అందిస్తుంది, ఇక్కడ చూసే దానికంటే వీక్షకుడు చాలా ముఖ్యం. మేము ఈ మార్పును 'ఇట్స్ యువర్ షో' అని పిలుస్తున్నారు – వినియోగదారులు వారి ప్రత్యేక ప్రాధాన్యతలు, అలవాట్లు మరియు పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా టీవీతో పూర్తి నియంత్రణలో ఉండే అనుభవం. మా కొత్త ఏఐ టీవీ శ్రేణి ప్రతి ఫ్రేమ్‌లోకి కొత్త జీవితాన్ని ఆహ్వానిస్తోంది, ఇంట్లో సినిమాటిక్ ఎక్సలెన్స్‌కు కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. ఏఐ–ఆధారిత స్క్రీన్‌ల యొక్క ఈ కొత్త యుగంతో, తదుపరి తరం టీవీ స్వీకరణను వేగవంతం చేయడం మరియు భారతదేశ ప్రీమియం టెలివిజన్ విభాగంలో మా నాయకత్వాన్ని బలోపేతం చేయడం గురించి మేము నమ్మకంగా ఉన్నాము, "అని సామ్‌సంగ్ ఇండియా విజువల్ డిస్ప్లే బిజినెస్ సీనియర్ డైరెక్టర్ విప్లవేష్ డాంగ్ అన్నారు.

## కారెన్స్ క్లావిస్‌ను ఆవిష్కరించిన కియా ఇండియా




న్యూఢిల్లీ : కారెన్స్ పోర్ట్‌ఫోలియోకు తాజా జోడింపుగా కారెన్స్ క్లావిస్‌ను ఆవిష్కరించినట్లు ప్రముఖ మాస్–ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఇండియా ప్రకటించింది. పెద్ద, బోల్డ్, విశాలమైన 3–రో వాహనంగా ఇది రూపుదిద్దుకుంది. కారెన్స్ క్లావిస్ నేటి పెద్ద, ఆధునిక కుటుంబాల కోసం రూపొందించబడింది, ఎంపివి లు, ఎస్ యువి ల మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. ఇది అధునాతన సాంకేతికత, భద్రత, భవిష్యత్తుకు అను గుణంగా సాగే సౌందర్యంతో సౌకర్యం, స్పేస్, బోల్డ్ డిజైన్‌ను మిళితం చేస్తుంది. **"క్లావిస్" అనే పేరు లాటిన్ పదబంధం** కారెన్స్ క్లావిస్ నుండి వచ్చింది. దీని అర్థం "గోల్డెన్ కీ". ఇది మరపురాని కుటుంబ సాహసాలకు అవకాశాలను సూచిస్తుంది. ప్రియమైన జ్ఞాపకాలకు ప్రవేశ ద్వారంగా పనిచేస్తుంది. కా రెన్స్ క్లావిస్‌తో, కియా కొత్త తరం కుటుంబాల ఆకాంక్షలను ప్రతిబింబించే వాహనాన్ని అందిస్తోంది. లోతైన పరిశీలనలు, ఆలోచనాత్మక డిజైన్, అత్యుత్తమ ప్రపంచ సాంకేతికతను మిళితం చేస్తోంది.

ఈ సందర్భంగా కియా ఇండియా ఎండీ, సీఈఓ శ్రీ గ్వాంగు లీ మాట్లాడుతూ, "మేం చేసే ప్రతి పనిలోనూ వినూ త్నత ప్రధానం. అధునాతన సాంకేతికత, విలక్షణమైన డిజైన్ ద్వారా ఇది ముందుకు తీసుకెళ్లబడుతుంది. కా రెన్స్ క్లావిస్ ఆవిష్కరణ మా ప్రయాణంలో ఒక కీలక మైలురాయిని సూచిస్తుంది. ప్రగతిశీల, ప్రీమియం మరియు ఒక పర్పస్‌తో కూడిన విధానానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. మా కొనుగోలుదారుల మారుతు న్న అవసరాలను మేం గుర్తించాం. కారెన్స్ క్లావిస్‌తో, మేం వాహనం కంటే ఎక్కువగా అందిస్తున్నాం. ఇది రోజువారీ చలనశీలతను పెంచేలా ఆలోచనాత్మకంగా రూపొందించిన అనుభవం. వినూత్నతలను అందించడంలో మేం సరిహద్దులను దాటుతూనే ఉన్నందున, కుటుంబాలకు సాధికారత కల్పించే, ప్రతి డ్రైవ్‌లో విశ్వాసాన్ని ప్రేరేపించే స్మార్ట్, డిజైన్–ఆధారిత పరిష్కారాలను అందించడంపై మేం దృష్టి సారిస్తాం" అని అన్నారు.

సూర్య
విజయవాడ
శనివారం
10 మే 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా



# యుద్ధ వాతావరణంలో పెద్ద సినిమాలు కష్టమే

జమ్ముకశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. అనేక ఆంక్షలు విధించిన భారత్, ఇటీవల పాక్ లోని ఉగ్ర స్థావరాలను కుప్పకూల్చింది. దీంతో అది తట్టుకోలేని దాయాది దేశం గురువారం రాత్రి మెరుపు దాడి చేయగా, వాటిని సమర్థంగా తిప్పికొట్టి చుక్కలు చూపించింది భారత్. అయితే భారత్, పాక్ ఉద్రిక్తతల ఎఫెక్ట్.. అన్ని రంగాలపై పడింది. ఇప్పటికే ఐపీఎల్ 2025 సీజన్ ను నిరవధిక వాయిదా వేసినట్లు వార్తలు వస్తుండగా.. తాజాగా పలు సినిమాల రిలీజ్ లు వాయిదా పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అనేక సినిమాల షూటింగ్స్ కు బ్రేకులు కూడా పడే పరిస్థితులు నెలకొన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఉత్తరాది పలు రాష్ట్రాల్లో ఇప్పటికే హై అలర్ట్ ప్రకటించారు అధికారులు. దీంతో కొన్ని చిత్రాల షూటింగ్స్ కు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. అదే సమయంలో మే, జూన్ నెలల్లో ఇప్పటికే షెడ్యూల్ అయిన బిగ్, మీడియా బాలీవుడ్ మూవీల విడుదలను వాయిదా వేసే యోచనలో ఆయా చిత్రాల మేకర్స్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో హిందీ మార్కెట్ పై ఆశలతో ఉన్న మిగతా ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ కూడా తమ సినిమాల రిలీజ్ ను పోస్ట్ పోన్ చేసే ప్లాన్ లో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించి అధికారికంగా ప్రకటనలు ఇవ్వనున్నారని టాక్. అయితే సౌత్ సినిమాల్లో కొన్ని ప్రాజెక్టులు ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్నాయి. పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. వాటిలో విజయ్ దేవరకొండ కింగ్ డమ్, శేఖర్ కమ్ముల- ధనుష్ కుబేర సహా పలు చిత్రాలు ఉన్నాయి. ఆయా సినిమా మేకర్స్.. హిందీ మార్కెట్ పై నమ్మకం పెట్టుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితుల దృష్ట్యా వాయిదా వేయనున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అటు బాలీవుడ్ చిత్రాలు పంజాబ్ 95, కేసరి వీర్, మాలిక్, సితారే జమీన్ పర్, మా, నికితా రాయ్, హౌస్ ఫుల్ 5 సహా అనేక ప్రాజెక్టులు విడుదల తేదీలను ఇప్పటికే ఖరారు చేసుకున్నాయి. ఆ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ హిందీ డెబ్యూ వార్-2 ఆగస్టులో రిలీజ్ కానుంది. మరి ఆయా సినిమా మేకర్స్.. ఏం చేస్తారో.. ఎలాంటి డిసిషన్ తీసుకుంటారో.. పరిస్థితులు ఎలా మారుతాయో వేచి చూడాలి.





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 22వ చిత్రం అట్లీ దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. భారీ కాన్వాస్ పై చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం పీక్స్ లో జరుగుతుంది. దీనిలో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్

## ఐకాన్ స్టార్‌తో శ్రీనిధి

ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి వచ్చాయి. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారు? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే సమంతకు ఆ ఛాన్స్ రాలేదని ఇటీవలే క్లారిటీ ఇచ్చింది. దీంతో బన్నీ సరసన రేసులో సమంత ఎగ్జిట్ అయినట్లు అయింది. ఈ నేపథ్యంలో తాజాగా కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో బన్నీకి మెయిన్ లీడ్‌గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త ప్రచారం మొదలైంది. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. మరి ఇందులో వాస్తవం ఎంతో తెలియాలి. 'కేజీఎఫ్' తో శ్రీనిధి శెట్టి పాన్ ఇండియాలో వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. కానీ అటుపై పెద్దగా అవకాశాలు రాలేదు. ఇటీవల రిలీజ్ అయిన 'హిట్ 3'లో నటించింది. ఈ సినిమా మంచి విజయం సాధించింది. 'కేజీఎఫ్' కంటే హిట్ 3లో కాస్త మంచి రోల్ పడింది. నటనకు ఆస్కారం కనిపించింది. అంద మైన నటిగాను అమ్మడు హైలైట్ అయింది. ప్రచార కార్యక్రమాల్లోనూ పద్ధతైన చీర కట్టుకుని కనిపించింది. హీరోయిన్ అయినా తనకంటు కొన్ని పరిమితులున్నాయని మోడ్రన్ దుస్తులకు..అందాల ప్రదర్శనకు దూరంగా ఉంది.

## "విజయ్‌దేవరకొండ 14" కొత్త పోస్టర్



హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్స్ మైత్రీ మూవీ మేకర్స్, టీ సిరీస్ కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ "వీడీ 14". ఈ సినిమా బ్రిటీష్ కాలం నేపథ్యంతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుంది. విజయ్ సరసన రశ్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌తో శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో ధ్యానముద్రలో ఉన్న విజయ్ దేవరకొండ స్టిల్ ఆసక్తి కలిగిస్తోంది. బ్రిటీష్ పాలన కాలం నేపథ్యంగా వచ్చిన చిత్రాల్లో ఇప్పటిదాకా ఎవరూ తెరకెక్కించని కథాంశంతో "వీడీ 14" ఒక పవర్ ఫుల్ మూవీగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించబోతున్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రూపొందుతోంది.

## వరల్డ్ వైడ్ గా మే 30న "భైరవం"

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ "భైరవం" ప్రతి అప్‌డేట్‌తో బజ్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే పవర్ ల్ పోస్టర్లు, యాక్షన్ తో నిండిన టీజర్, రెండు సూపర్ హిట్ సాంగ్స్ తో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మొదటి పాట రొమాంటిక్ మెలోడీగా కాగా, రెండో సింగిల్ పవర్ ఫుల్ డివోషనల్ సాంగ్ గా అలరించింది. దర్శకుడు విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమాకు విడుదల తేదీని ప్రకటించారు. ఈ వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా మే 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో "భైరవం" విడుదల కాబోతోంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ ముగ్గురూ కలర్ఫుల్ ఫెస్టివల్ వైబ్ తో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ అదిరిపోయింది.





## 'థగ్ లైఫ్' ఆడియో లాంచ్ ఈవెంట్ వాయిదా

ఉలగనాయగన్ కమల్ హాసన్, విజనరీ డైరెక్టర్ మణిరత్నం మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'థగ్ లైఫ్'. భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా సిద్ధమవుతోంది. జూన్ 5న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో మే 16న భారీస్థాయిలో ఆడియో లాంచ్ ఈవెంట్ ని నిర్వహించాలని టీమ్ భావించింది. అయితే, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో ఈ వేడుక వాయిదా వేసినట్లు చిత్ర బృందం తెలియజేసింది. ఈ మేరకు కమల్‌హాసన్ 'ఆర్ట్ కెన్ వెయిట్- ఇండియా కమ్స్ ఫస్ట్' అంటూ స్టేట్‌మెంట్ రిలీజ్ చేశారు. 'మన దేశ సరిహద్దుల్లో చోటు చేసుకున్న పరిణామాలు, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మే 16న నిర్వహించాల్సిన థగ్ లైఫ్ ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నాము. మన దేశాన్ని రక్షించడంలో మన సైనికులు అప్రతిహత ధైర్యంతో ముందుండి పోరాడుతున్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని భావిస్తున్నాం. ఇది సంఘీభావానికి సమయమని నమ్ముతున్నాను. కొత్త తేదీని త్వరలో సముచితమైన సమయంలో ప్రకటిస్తాం. ఈ సమయంలో మన దేశాన్ని కాపాడుతూ అప్రమత్తంగా ఉన్న మన సైనికుల గురించి మనం ఆలోచించాలి. పౌరులుగా మనం సంయమనంతో, సంఘీభావంతో స్పందించాలి' అని కమల్ హాసన్ తెలియజేశారు.

## 'శుభం'లో నా పాత్రను ఆదరించినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు- గవిరెడ్డి శ్రీనివాసరావు

ప్రముఖ కథానాయిక సమంత నిర్మాతగా మారుతూ నిర్మించిన తొలిచిత్రం 'శుభం'. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయపథంలోకి దూసుకెళుతోంది. ఈ చిత్రంలో ముఖ్య పాత్రదారుల్లో ఒకరిగా నటించిన గవిరెడ్డి శ్రీనివాస రావు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ '' శుభం చిత్రం ఘనవిజయం సాధించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ముఖ్యంగా సినిమాతో పాటు అన్ని పాత్రలను ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా నా పాత్రను కూడా ఆడియన్స్ బాగా ఆదిరిస్తున్నారు. ప్రతి ఒక్కరూ నా పాత్ర గురించి మాట్లాడుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉంది. నా పాత్రతో అందరూ కనెక్ట్ అవుతున్నారు. బాగా ఎంజాయ్ చేస్తున్నారు. త్వరలోనే ప్రతి థియేటర్‌కు వెళ్లి ప్రేక్షకులను నా యూనిట్‌తో పాటు కలవబోతున్నాను. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన సమంతకి, దర్శకుడికి నా ధన్యవాదాలు. భవిష్యత్‌లో ప్రేక్షకులను మరిన్ని మంచి పాత్రలతో అలరిస్తాను' అన్నారు.



## "ఎస్ వీసీ 59" మూవీ నుంచి ఇంటెన్స్ పోస్టర్



హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో క్రేజీ మూవీలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. 'రాజా వారు రాణి గారు' సినిమాతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ "ఎస్ వీసీ 59" మూవీ నుంచి పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ఇంటెన్స్‌గా ఉండి ఆకట్టుకుంటోంది. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమా రూపొందనుంది. త్వరలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నారు.

## మరో క్రేజీ ప్రాజక్ట్‌లో కంగన

నేషనల్ అవార్డు విన్నర్ కంగనా రనౌత్ టాలెంట్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే ఎన్నో సినిమాలతో నటిగా తనను తాను ప్రూవ్ చేసుకున్న కంగనా నుంచి రీసెంట్ గా ఆడియన్స్ ను ఇంప్రెస్ చేసే సినిమాలేవీ రాలేదు. ఎమర్జెన్సీ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ సినిమా చేస్తే ఆ సినిమా కంగనా ఆశలపై నీళ్లు చల్లింది. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీగా ఈ సినిమాలో కంగనా కనిపించింది.



ఈ సినిమాలో కంగనా నటనకు మంచి ప్రశంసలు వచ్చినప్పటికీ సినిమా మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపో యింది. ఆ సినిమా తర్వాత కంగన నుంచి మరో సినిమా వచ్చింది లేదు. అయితే ఇప్పుడు కంగన ఓ హాలీవుడ్ సినిమాలో నటిస్తుందని తెలుస్తోంది. బ్లెస్డ్ బి ది ఈవిల్ అనే హాలీవుడ్ సినిమాలో కంగన ఛాన్స్ అందుకున్నట్టు సమాచారం. హార్రర్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో కంగన టైలర్ పోజీ, స్కార్లెట్ రోజ్ స్టాలోన్ తో కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోనుంది. లయన్ మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఈ సమ్మర్ లోనే న్యూయార్క్ లో మొదలవనుంది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం యూఎస్ఏలోనే జరుగుతుందట. గతంలో టైలింగ్ పాండ్, న్యూ మీ సినిమాలకు దర్శకత్వం వహించిన అనురాగ్ రుద్ర ఈ బ్లెస్డ్ బి ది ఈవిల్ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044